www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 344 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Saturday, March,28, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# కమనీయం..సీతారామ కళ్యాణం..



## రామనామమంత్రో మార్మోగిన భద్రాద్రి

### మిథిలా మండపంలో కన్నులపండువగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం

**పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు**

**భారీగా హాజరైన పలవురు మంత్రులు, ప్రజలు...**

*భద్రాచలం,మార్చి 27: శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.*



ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు.





## 165 ఏళ్ల సంప్రదాయానికి బ్రేక్.. అమెరికా డాలర్ నోట్లపై ట్రంప్ సంతకం!

వాషింగ్టన్: అమెరికా తన 165 ఏళ్ల నాటి సంప్రదాయానికి స్వస్తి పలుకుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలో ముద్రించనున్న పేపర్ కరెన్సీపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకాన్ని చేర్చనున్నట్లు యూఎస్ ట్రెజరీ శాఖ గురువారం ప్రకటించింది. అమెరికా 250వ స్వాతంత్ర్య వార్షికోత్సవ ప్రణాళికల్లో భాగంగా ఈ చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టారు. అధికారంలో ఉన్న అధ్యక్షుడి సంతకాన్ని కరెన్సీపై చేర్చడం ఇదే మొదటి సారి. ట్రెజరీ శాఖ వివరాల ప్రకారం ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్‌తో పాటు అధ్యక్షుడు ట్రంప్ సంత కం ఉన్నతొలి 100 డాలర్ల నోట్లు ఈ ఏడాది జూ న్‌లో ముద్రణకు వెళ్లనున్నాయి. రాబోయే నెలల్లో ఇతర విలువల నోట్లను కూడా విడుదల చేస్తారు. విశేష మేమిటంటే, 1861 నుంచి కొనసాగుతున్న సంప్ర దాయాన్ని పక్కనపెట్టి, ఫెడరల్ కరెన్సీ నుంచియూ ఎస్ ట్రెజరర్ సంతకాన్ని తొలగించడం ఇదే తొలిసారి.



## ఏప్రిల్ 25న కొత్తపార్టీ ప్రకటన!


హైదరాబాద్,మార్చి,27:తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మరో కీలక మలుపు తిరగబోతోంది. రాష్ట్రంలో ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, కవిత కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా సంచలన ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లు దాటినా, అమరవీరుల ఆశయాలైన నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాకారం కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అధికారం కోసం కాకుండా, 'సర్వోదయ తెలంగాణ' సాధనే లక్ష్యంగా ఒక కొత్త శక్తి ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె పిలుపునిచ్చారు. నిజామాబాద్ వేదికగా మాట్లాడిన కవిత, తనకూ ఈ ప్రాంతానికీ ఉన్న విడదీయలేని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. "నేను నిజామాబాద్ కోడలిని, తెలంగాణ బిడ్డను. ఈ మట్టికి ఉన్న శక్తి అపారమైనది.

## పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరా..



**న్యూఢిల్లీ,మార్చి,27:**పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్త ఇంధన సరఫరా వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ ప్రభావం భారతీయ మార్కెట్‌పై కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే ఎల్‌పీజీ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే, ఈ సంక్షోభం నుంచి పారిశ్రామిక రంగాన్ని గట్టెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వం తాజాగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. గత కొన్ని వారాలుగా కమర్షియల్ సిలిండర్ల కొరతతో ఇబ్బంది పడుతున్న పరిశ్రమలకు ఊరటనిస్తూ, కేంద్ర పెట్రోలియం శాఖ సరఫరాను 70 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గత వారంలో ఈ సరఫరా కేవలం 50 శాతంగా మాత్రమే ఉండేది. ఇప్పుడు అదనంగా మరో 20 శాతం పెంచడం ద్వారా పారిశ్రామిక ఉత్పత్తి మందగించకుండా కేంద్రం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు అధికారిక లేఖలు రాశారు. సరఫరాను పెంచడమే కాకుండా.. ఆ గ్యాస్‌ను ఏయే రంగాలకు ప్రాధాన్యత క్రమంలో కేటాయించాలో కూడా కేంద్రం స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే కొన్ని రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. అందులో ఉక్కు, ఆటోమొబైల్స్.. వస్త్ర, రసాయన పరిశ్రమలు.. ప్లాస్టిక్ మరియు రంగుల తయారీ పరిశ్రమలు ఉన్నాయి. సంక్షోభానికి ముందు ఉన్న సాధారణ పరిస్థితులను పునరుద్ధరించే క్రమంలో రాష్ట్రాలకు ఇచ్చే కేటాయింపులను కేంద్రం సవరించింది. గతంలో రాష్ట్రాలకు ఉన్న 40 శాతం కేటాయింపులను ఇప్పుడు 50 శాతానికి పెంచింది.

## హర్మ్యూజ్‌లో తీవ్ర ఉద్రిక్తత... చమురు ట్యాంకర్‌ను ధ్వంసం చేసిన ఇరాన్!



**న్యూఢిల్లీ,మార్చి,27:**ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధంతో అట్టుడుకుతున్న పర్షియన్ గల్ఫ్‌లో మరోసారి ఉద్రిక్తత తారస్థాయికి చేరింది. హర్మ్యూజ్ జలసంధిలో తమ నిబంధనలు ఉల్లంఘించి ప్రవేశించిన ఓ ఆయి ల్ ట్యాంకర్‌పై ఇరాన్ రివల్యూ షనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్జీసీ) క్షిపణులతో దాడి చేసి ధ్వంసం చేసింది. ఈ ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. దాడికి గురైన ట్యాంకర్ పాకిస్థాన్ జెండాతో ఉన్నట్లు పలు కథనాలు సూచిస్తున్నాయి. ఇరాన్ హెచ్చరికలను పెడచెవిన పెట్టి జలసంధిని దాటేందుకు ప్రయత్నించడంతోనే ఈ దాడి చేసినట్లు ఇరాన్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, పాకిస్థాన్ జెండా చాటున చమురును అక్రమంగా అమెరికా కు తరలిస్తున్నారని, దానికి ప్రతీకారంగానే ఈ దాడి జరిగిందనే కథనాలు వినిపిస్తు న్నాయి. ట్యాంకర్‌కు మంటలు అంటుకుని, పూర్తిగా ధ్వంసమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనలో సిబ్బంది ప్రాణనష్టంపై ఇంకా స్పష్టత రాలేదు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసినప్పటి నుంచి హర్మ్యూజ్ జలసంధిని ఇరాన్ తన నియంత్రణలోకి తీసుకుంది. తమ అనుమతి లేకుండా ఏ నౌక ప్రవేశించరాదని ఆంక్షలు విధించింది.

## దేశంలో ఎరువుల కొరత లేదు

### కేంద్రం అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27:పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల (అమెరికా, ఇజ్రాయెల్ వర్సెస్ ఇరాన్) కారణంగా దేశంలో ఎరువుల కొరత ఏర్పడుతుందన్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రైతులు ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, దేశంలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా శుక్రవారం లోక్‌సభలో స్పష్టం చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో అందుబాటులో ఉన్నాయని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. గురువారం అన్ని రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో మాట్లాడి, నిల్వల లభ్యతపై సమన్వయం చేసుకున్నట్లు తెలిపారు. ముడిసరుకుల దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అదే సమయంలో ఇతర దేశాలతో దీర్ఘకాలిక దిగుమతి ఒప్పందాలు చేసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఇటీవల హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఇతర మంత్రులతో కూడిన మంత్రుల బృందం సమావేశమై ఎరువుల సరఫరాపై సమీక్షించింది.

## పండుగపూట మరో ఘోరం.. ఒకే కుటుంబానికి చెందిన 8 మంది దుర్మరణం



### యూపీలో ఘటన

లక్నో, మార్చి 27: శ్రీరామ నవమి పర్వదినాన ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కాన్పూర్-ప్రయాగ్‌రాజ్ హైవేపై జరిగిన భీకర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. డోర్మా పెట్రోల్ పంప్ సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఒక భారీ ట్రాలీని వేగంగా వచ్చిన పికప్ వ్యాన్ వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల సమాచారం ప్రకారం.. పికప్ వ్యాన్‌లో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో మహిళలు, చిన్న పిల్లలు కూడా ఉన్నారు. ఫతేపూర్ జిల్లా మల్వా ప్రాంతంలోని బడోఖర్ గ్రామానికి చెందిన వీరందరూ శ్రీరామ నవమి సందర్భంగా శీతలా ధామ్ దర్శనం కోసం పికప్ వ్యాన్ అద్దెకు తీసుకుని వెళ్లారు. దర్శనం ముగించుకుని తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 3:45 గంటల సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. ఢీకొన్న వేగానికి పికప్ వ్యాన్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. వాహనంలో ఉన్న ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది.

## డంపింగ్ యార్డు అంశాన్ని సీఎం దృష్టి తెస్తా:మంత్రి పొన్నం



హుజూరాబద్, మార్చి 27:హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి - రంగాపూర్ శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డును రద్దు చేయాలనే డిమాండ్‌పై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. ?శుక్రవారం ఇల్లంతకుంట శ్రీ సీతారాముల స్వామి దేవస్థానానికి వెళ్తున్న మంత్రి, హుజూరాబాద్ అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి మేరకు కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ డంపింగ్ యార్డు 2022లో మంజూరైందని గుర్తు చేశారు. అయితే, ప్రజా నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి పనులు చేయబోదని, స్థానిక ప్రజల ఆవేదనను, విజ్ఞప్తిని పరిశీలించి కచ్చితంగా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్ వర్దినేని రవీందర్ రావు, అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు పలకల ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, అఖిలపక్ష కమిటీ నాయకులు రాజపల్లి సర్పంచ్ కట్కూరు మల్లారెడ్డి, చందుపట్ల జనార్దన్, కొలిపాక సమ్మయ్య, వేల్పుల రత్నం, హరిప్రసాద్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

## శ్రీరాముడు ధర్మానికి.. సీతమ్మ పవిత్రతకు ప్రతీక: తెలంగాణ గవర్నర్



హైదరాబాద్, మార్చి 27: శ్రీరాముడు ధర్మానికి.. సీతమ్మ తల్లి పవిత్రతకు ప్రతీక అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అభివర్ణించారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైనదని తెలిపారు. రామాయణంలో ఆదర్శ పుత్రుడు, భర్త, పురుషుడిగా నిలబడిన శ్రీరాముడిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీతారాంబాగ్ ఆలయం వద్ద శ్రీరామ శోభయాత్రను గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర, కల్యాణోత్సవం విశేషంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. శోభాయాత్ర భక్తుల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శోభాయాత్రలో పాల్గొనే భక్తుల ఆధ్యాత్మికత ఉత్సాహం.. నగర వాతావరణాన్ని ఆధ్యాత్మిక భావనలో నిలుపుతుందని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చెప్పారు.సీతారాంబాగ్‌లో ప్రారంభమైన శ్రీరామ శోభాయాత్ర రాత్రి 10 గంటలకు సూల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వద్ద ముగుస్తుంది. ఈ శోభాయాత్ర జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇప్పటికే నగర సీపీ సజ్జనార్ తెలిపారు. దాదాపు 3 వేల మందితో పటిష్టమైన బందోబస్తు మధ్య ఈ యాత్ర సాగనుంది.

# చింతకాని లో ఘనంగా శ్రీ రాములవారి కళ్యాణం

## పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ దంపతులు





చింతకాని ప్రజా దర్బార్ మార్చ్ 27...(ప్రతినిధి)చింతకాని మండల కేంద్రంలో శుక్రవారం నాడు శ్రీ సీతారామ స్వామి కళ్యాణం ఘనంగా గ్రామ పెద్దలు నిర్వహించారు.చింతకాని రామాలయం ఆవరణలో సీతా సమేత రాముల వారి కల్యాణ మహోత్సవం అర్చకులు ఫణిహారం గోపి చర్యాలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారి కల్యాణ మహోత్సవానికి చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు దంపతులు,చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి స్వామి వారి కల్యాణ మహోత్సవం లో కుటుంబ సమేతంగా పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి సన్నిధి లో మహా అన్నధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామ కళ్యాణ కమిటీ సభ్యులు మస్త్య శాఖ అధ్యక్షులు జలగణబోయిన కృష్ణ,ఆకుల చంద్రయ్య,మల్లెల సత్యనారాయణ,బండి ప్రసాద్,దేశబోయిన ఉపేందర్,గడ్డం కోటేశ్వర్రావు,కోల నాగేశ్వరావు,మరియు గ్రామ పెద్దలు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కిలారు జగన్మోహనరావు,మాజీ చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిపి పొనుగోటి రత్నాకర్,మాజీ సర్పంచ్ బండి సుభద్ర,పాత్రికేయులు ప్రజాపక్షం చిట్టూరి నరేష్,దిశ సురేందర్, ప్రజా దర్బార్ గడ్డం విజయ్,చెన్నకేశవ స్వామి కల్యాణ కమిటీ సభ్యులు కొమ్మిని రామారావు,తూము భిక్షం,పెద్దగోవుళ్ళ వెంకటనారాయణ,కొడవకంటి రాంబాబు,పగిడిపల్లి నవత,చింతకాని వార్డు సభ్యులు కిలారు బాబూరావు,వేముల ఆకాశ్,పొనుగోటి బాబు,మాతంగి నాగరాజు,గంధసిరి లలిత,రహమతుల్లా,మాజీ ఎంపీటీసీ మేకనబోయిన రాంబాబు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణి ఇలాకాలో 'మత్తు' చిచ్చు

## తెల్లవారకముందే తెరుచుకుంటున్న బెల్టు షాపులు!-

## నిర్వీర్యమవుతున్న నవతరం.. నిమ్మకు నీరెత్తినట్లు ఎక్సైజ్ శాఖ!

కొత్తగూడెం, మార్చి 27 /ప్రజా దర్బార్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గంలో అక్రమ మద్యం దందా అదుపు తప్పి పరుగు తీస్తోంది. చట్టబద్ధమైన నిబంధనలను తుంగలో తొక్కి, అనుమతులు లేని బెల్టు షాపులు గల్లీ గల్లీకి వెలిశాయి. ముఖ్యంగా కార్మిక క్షేత్రాలైన రామవరం, త్రీ ఇన్ లైన్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్ వంటి ప్రాంతాల్లో సూర్యోదయానికి ముందే మద్యం ఏరులై పారుతోంది. ఈ 'బెల్టు' భాగోతం సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తోంది.కార్మిక శక్తికి గండి.. విద్యార్థుల భవిష్యత్తు అంధకారం సింగరేణి కార్మికుల కష్టార్జితం అక్రమ మద్యం వ్యాపారుల పాలు అవుతోంది. తెల్లవారుజామునే డ్యూటీకి వెళ్లే కార్మికులను ఈ బెల్టు షాపులు ఆకర్షిస్తూ, వారిని వ్యసనపరులుగా మారుస్తున్నాయి. ఇక విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు సైతం ఈ మాయలో పడి తమ బంగారు భవిష్యత్తును బూడిద చేసుకుంటున్నారు. యువత చదువును పక్కన పెట్టి, మద్యం మత్తులో తూలుతూ నేర ప్రవృత్తి వైపు మళ్లుతుండటం ఆందోళన కలిగిస్తోంది.అక్రమ మద్యం విక్రయాలపై ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులపై ఎక్సైజ్ శాఖ అధికారులు మౌనం వహించడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి.క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారులు "చర్యలు తీసుకుంటాం" అనే మొక్కుబడి మాటలకే పరిమితమవుతున్నారు. అధికారుల ఈ ఉదాసీనత వెనుక బలమైన 'ప్యాకేజీలు' ఉన్నాయా అనే





చర్చ బహిరంగంగానే సాగుతోంది. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ అక్రమార్కులు కోట్లు గడిస్తుంటే, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం పక్కదారి పడుతోంది.కేవలం లాభాపేక్షతో సామాన్యుల ప్రాణాలతో ఆడుకుంటున్న ఈ బెల్టు షాపుల దందాను అరికట్టకపోతే కొత్తగూడెం నియోజకవర్గం మద్యం మత్తులో మునిగిపోవడం ఖాయం. విద్యార్థులు, యువకులు ఈ వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలి. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించి ఈ అక్రమ మద్యం అడ్డాలను శాశ్వతంగా మూసివేయించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# భక్తులతో రామాలయం,శ్రీ దాసాంజనేయ దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛ రణాల నడుమ సీతారాముల కళ్యాణ మహోత్సవం


అన్నపురెడ్డిపల్లి, మర్చి27 (ప్రజాదర్బార్ ) ప్రతి ఏటా చైత్ర శుద్ధ నవమి రోజున ఘనంగా జరుపుకునే పండుగ శ్రీరామనవమి,శ్రీ రాముడు జన్మించిన రోజు సీతాదేవిని వివాహమాడిన రోజు కూడా ఇదే.రాజు గా పట్టాభిషిక్తుడైంది కూడా ఈ రోజే అని దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో భక్తులు శ్రీ రామ నవమి పేరుతో ఉత్సవంగా నిర్వహిస్తారు.

అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా శుక్రవారం ముందుగా ప్రతి ఇంట్లోనూ శ్రీరామనవమి రోజున ప్రత్యేక పూజలు చేస్తారు.ఈ సందర్భంగా సూర్యోదయానికి ముందే నిద్రలేచి ఇళ్లు శుభ్రం చేసుకుని తలంటు స్నానాలు చేసి,పూజ మందిరం, గడపలకు పసుపు కుంకుమ రాసి ఇంటి ముందు అందమైన ముగ్గులు వేసి.పూజ గదిలో సీతారా ముల చిత్రపటానికి పూజలు చేసి, శక్తి మేర పూలు, పండ్లు ,నైవేద్యం సమర్పించారు.అనంతరం తమ గ్రామంలో ఉన్న రామాలయం,మెన్ రోడ్డు లో వున్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయాల్లో పచ్చని మామిడి తోరణాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి వేద పండితుల నడుము వైభవంగా సీతారాముల కళ్యాణం జరిపిస్తూ భక్తిని చాటుకున్నా రు.ముత్యాల తలంబ్రాల కార్యక్రమం కన్నుల పండుగా సాగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బెల్లం పానకం, వడపప్పు ప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యక్రమంలో బిన్నీ మిల్స్ యూత్,గ్రామ ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండలాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



## -తిలకించి పులకించిపోయిన భక్తజనం



మంగపేట,మార్చి 27 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలో ని 25 గ్రామపంచాయతీలలో శ్రీరామనవమి వేడుకలను అర్చకులు ఘనంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాలతో పాటు ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం నుంచి పూజా క్రతువులు శాస్త్ర ప్రకారంగా అర్చక బృందం నిర్వహించింది. అదేవిధంగా ఏజెన్సీ మండలాలైన తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం(నూగూర్) మండలాల్లోని పలు గ్రామాలలో గల దేవాలయాలు శ్రీ సీతారాముల కళ్యాణం అర్చకులు కమనీయంగా నిర్వహించారు. రాములోరి కల్యాణమును తిలకించి భక్తజనం పులకించిపోయారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలలో భక్తులు పోటీపడి పాల్గొని బెల్లం పానకం వడపప్పు తీర్థ ప్రసాదాలను పొందిన పిదప సహపంక్తి భోజనాలు చేశారు. మొత్తంగా ఏజెన్సీ మండలాలతో పాటు మంగపేట మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగి అన్నదానంతో ముగిశాయి. ఈ కార్యక్రమాలలో పలు పార్టీల ప్రముఖులు, ఆలయాల కమిటీ సభ్యులు, మహిళలు, యువజనలు విద్యార్థులు వ్యాపార వాణిజ్య వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## - రామాలయాలలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం- వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ,ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు-జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు..










ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి27: శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను ప్రజలు భక్తులు భక్తుశ్రద్ధలతో పెద్ద ఎత్తున జరుపుకున్నారు. జిల్లాలోని శ్రీ రామాలయాల్లో ఒక్కరోజు ముందుగానే శ్రీ సీతారాముల కళ్యాణం నిమిత్తం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా శుక్రవారం ఆయా ఆలయాల్లో వేద పండితుల మంత్రోత్సరాల మధ్య సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కల్యాణాన్ని తిలకించడంతోపాటు అక్షింతలు వేసి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్ల నడుమ శ్రీ రములవారి కళ్యాణం ఘనంగా జరుపగా పెద్ద ఎత్తున హాజరైన భక్తులు ప్రజలతో ఆలయాలను కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆయా రామాలయాలలో సీతారాముల కల్యాణానికి ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు పెద్ద ఎత్తున హాజరై సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. ఇది ఇలా ఉంటే జిల్లా కేంద్రంలోని స్థానిక పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ రామచంద్రుని ఆలయంలో సీతారాముల కళ్యాణానికి జిల్లా కలెక్టర్ రాజార్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ దంపతులతో పాటు ఇతర భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు మహిళా మండలి సభ్యులు జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎస్పీ లను రాములు చిత్రపటం అందించి శాలువాతో సత్కరించి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అటు చాందా గ్రామంలో ఎంతో వైభవంగా నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అదేవిధంగా బోరజ్



మండలంలోని రామాలయం తలమడుగు, తిరుపల్లి, మావల, సిసిఐ కాలనీ ,న్యూ హౌసింగ్ బోర్డ్, తాంసి, పిప్పల్ కోటి, కప్పర్ల, జైనథ్, బేల, కజ్జర్ల, వంటి గ్రామాలు మండలాలలోని శ్రీ రామాలయంలలో శ్రీరామనవమి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు ఆయా ప్రాంతాలను ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చి అక్షింతలు వేసే సీతారాముల ఆశీర్వచనాలు పొందారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.కాగా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్య దేవాలయాల వద్ద, ర్యాలీ ల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రామారెడ్డి మండలంలో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు



## - భక్తులతో ఆలయం కిటకిటలాడింది

రామారెడ్డి, 27మార్చి, ( ప్రజాదర్బార్ ) : శ్రీరామనవమి శుభక్షణం ప్రత్యేకతగా రామారెడ్డి మండలంలోని సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం ఊరూవాడా,ప్రధాన వీధులు వేదికగా మారింది. సీతారాముల ఉత్సవ మూర్తు లను లక్ష్మణ సమేతంగా కొలువు ఏర్పాటు చేసి ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా పుష్పాలతో అలంక రించారు.కల్యాణ తంతు తేరలేపారు. శుక్రవారం ఉదయం నుంచే రామారెడ్డి మండల కేంద్రంలోని సీతారాముల ఆలయం భక్తుల సందడిగా మారిం ది.పునర్వసు నక్షత్రం, మిథున లగ్నం, అభిజిత్ యోగం కలయికతో నిర్ణయించిన శుభ ముహూర్తం లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనం గా ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్చారణలు, ఆరతి ధ్వనులు, హారతుల కలయికలో భక్తులు భావ ముగ్దులయ్యారు.మండ ల వ్యాప్తంగా భక్తుల తరలిక రామారెడ్డి మండలం పరిధిలోని రామారెడ్డి - ఇసన్నపల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణ వేడుకలను తిలకించా రు. యువత, పిల్లలు, వృద్ధులు, గుడిసెల నుంచి వచ్చిన పేద వర్గాల వారు అందరూ కలిసి రామ నామ జపం, భజనలు, కీర్తనలు చేస్తూ ఆలయ ప్రాంగణం భక్తి పుణ్యక్షేత్రంగా మారింది.ఆలయ సౌకర్యాలు , సదుపాయాలు శ్రీరామనవమి సంద ర్భంగా ఆలయ కమిటీ,ధర్మకర్తలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయంలో విద్యుత్ వేలుపులు,పుష్పాల దీపాలతో అలంకారం ఏర్పాటు చేశారు.వేసవి తీవ్రత కన్నా ఎక్కువగా ఉన్న దశలో భక్తులకు చలువ కలిగించే పందిళ్ళు, మంచి నీటి పంపిణీ, మంచు పుడకలు ఏర్పాటు చేశారు. ఆలయ సమీ పంలో అత్యవసర వైద్య సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రం ఆరోగ్య సిబ్బంది భక్తులకు సహాయం అందించారు. పల్లకి సేవ, ఎదుర్కోలు, కల్యాణ ఘట్టం...కల్యాణ వేళకు ముందు ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరూవాడాగా ఊరేగించా రు.రామారెడ్డి ప్రధాన చౌరస్తా వద్ద ఘనంగా ఎదు ర్కోలు ఏర్పాట్లు చేశారు. భక్తులు పూలహారాలు, పండ్లు,ధూప,దీపాలతో స్వామివారిని స్వాగతించా రు.ఆ తర్వాత మూర్తులను ఆలయానికి చేర్చి వేద బ్రాహ్మణోత్తం పూజలు నిర్వహిం,చారు.నిర్ణీత ముహూర్తంలో సీతారాముల కల్యాణ తంతును ప్రారంభించారు.భక్తుల కానుకలు, తీర్థ ప్రసాద పంపిణీ కల్యాణ వేడుకల్లో భక్తులు తీసుకురావడం వల్ల అందమైన పుష్పాలు, పండ్లు, వస్త్రాలు, మిఠా యిలు, పిండి వంటకాలు స్వామివారికి సమర్పణ చేశారు.ఆలయ ప్రాంగణం పూర్తిగా పుష్పాల గుచ్ఛాలతో కమనీయంగా నిండిపోయింది. కల్యా ణం అనంతరం ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్చా రణలతో భక్తులకు తీర్థ ప్రసాదాలు, రామనామో చ్చారణ ద్వారా ఆశీర్వాదాలు పంచారు. భక్తులు ఆనందంగా ప్రసాదం స్వీకరించి ఆలయ వెలుపల వెల్లివిరిగా చూశారు.అనంతరం ఆలయ కమిటీ, స్థానిక దాతలు సంయుక్తంగా అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు.ఆలయ ప్రాంగణంలోని విశాల హాల్లో పెద్ద తరహా వంట ఏర్పాట్లు చేశారు. యువత, పేదలు, అనాథలు, వృద్ధులు, స్థానిక ప్రజలు అందరూ కలిసి ప్రసాద భోజనం చేసి ఆనందించారు. అన్నదానం వల్ల కల్యాణ వేడుకల్లో భక్తులకు ఆధ్యాత్మిక శాంతితో పాటు శారీరక తృప్తి లభించింది.

# ఈడెన్ గార్డెన్లో శ్రీ సీతరాముల కళ్యాణ వైభోగమే





కీసర,మార్చి 27 ప్రజా దర్బార్: సీత రాముల కళ్యాణం అంటే హిందూ సంప్రదాయంలో ఎంతో పవిత్రమైన దైవిక వివాహ మహోత్సవం.ఇది శ్రీరాముడు మరియు సీతాదేవి వారి వివాహాన్ని స్మరించుకుంటూ జరుపుకుంటారు. శుక్రవారం కీసర సర్కిల్--1 పరిధిలోని చీర్యాల ఈడెన్ గార్డెన్ కాలనీలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. వేద పండితులు రాఘవేంద్ర శర్మ పర్యవేక్షణలో ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగాయి.వరుడు శ్రీరాముని తరపున జ్యోతి ముత్యాల రావు,వధువు సీతమ్మ వారి తరపున రమాదేవి రాంరెడ్డి,స్వామివారి మంగళసూత్రం మెట్టలను కీసరి సుదర్శన చారి కుటుంబం తరపున అనిత రవికుమార్,అస్రా రషీద్ షేక్,తలంబ్రాలను మానస బలవంత్ రెడ్డి దంపతులు సమర్పించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం కాలనీ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈడెన్ గార్డెన్ కాలనీ అధ్యక్షులు రామిడి బాల్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, సాంస్కృతిక కార్యక్రమాల అధ్యక్షులు జానీరెడ్డి,బాల్ రెడ్డి,దుర్గారెడ్డి,కమలాకర్ గౌడ్,భాస్కర్,వెంకటేశం,రాజు, ప్రణీత్, రామలింగేశ్వర రావు,కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మేడారంలో రూ.200 కోట్ల స్కాం..?

## పూజారి కొడుకు ప్రమాదానికి మంత్రిదే బాధ్యత..

**- రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి - కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వనదేవతలనూ వదల్లేదని ఆగ్రహం - మంత్రి పొంగులేటితో కలిసి రూ.200 మింగేశారని ఆరోపణ - మంత్రుల అవినీతికి బాలుడు కాళ్లు విరిగిపోయాయని మండిపాటు**




ములుగు, మార్చి 27(ప్రజాదర్బార్): మేడారం సమ్మక్క, సారలమ్మ అభివృద్ధి పనుల పేరుతో మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల కుంభకోణం చేసిందని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. శతాబ్దాల పాటు నిలిచిపోయేలా పనులు చేస్తున్నామని సర్కారు గొప్పలు చెప్పుకున్నదని.. కానీ.. జాతర పూర్తైన వారం రోజులకే అక్కడ రాతి కట్టడాలు కూలిపోయాయన్నారు. అయినా కూడా సర్కారు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో.. ఇప్పుడు ఏకంగా ఆలయ పూజారి రమేష్ కుమారుడు తన కాళ్లను కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. రూ.200 కోట్లు మింగేసి.. పూర్తిగా నాణ్యతాలోపంతో పనులు చేశారని మండిపడ్డారు. సర్కారు అవినీతికి ఏకంగా ఆలయ పూజారి కుమారుడు ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు.ఈ ఘటనకు మంత్రి సీతక్కే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాలుడికి పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని.. వారి కుటుంబాన్ని కూడా ఆర్థిక ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే.. కమిషన్లకు ఆశపడి.. అత్యంత దారుణంగా.. నాణ్యతా లోపంతో పనులు చేసినందుకు.. వనదేవతలను అవమానించినందుకు.. గిరిజన బిడ్డలకు, యావత్ తెలంగాణ సమాజానికి మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలన్నారు.అయినదానికి.. కాని దానికి తాను గిరిజన బిడ్డనంటూ సింపథి ప్రయత్నాలు చేసే సీతక్క.. వనదేవతల గద్దెల నిర్మాణంలో మాత్రం ఆ విషయం మరిచిపోయారని.. కేవలం కమిషన్ల గురించే ఆలోచించినట్టుగా అక్కడి పనులు.. ప్రమాదాలను చూస్తే అర్థమవుతోందన్నారు. నిర్మాణాలు నాణ్యతా లోపంతో ఉన్నాయని.. బీఆర్ఎస్ పార్టీ ముందే హెచ్చరించిందని సతీష్ రెడ్డి అన్నారు. స్వయంగా తమ పార్టీ నాయకులు అక్కడికి వెళ్లి మరీ ప్రపంచానికి చూపించారన్నారు. అయినా కూడా సర్కారు గానీ.. స్వయంగా ఆదివాసీ బిడ్డనని చెప్పుకునే సీతక్క కూడా స్పందించకపోవడం దారుణమన్నారు.

హెచ్చరించిన తర్వాత కూడా నాణ్యతా లోపంపై, సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకపోవడంతోనే ఇప్పుడు బాలుడు కాళ్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. మేడారం అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతీ దానికి ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను నియమించే రేవంత్ రెడ్డి.. వెంటనే మేడారం పనులపై సిట్ దర్యాప్తునకు గానీ.. సిట్టింగ్ జడ్జితో గానీ దర్యాప్తునకు ఆదేశించాలన్నారు. లేకపోతే.. ఈ అవినీతిలో ముఖ్యమంత్రితో సహా.. కేబినెట్ మొత్తానికి భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందన్నారు.

# హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సురేందర్ రెడ్డి...



బోథ్, ప్రజాదర్బార్, మార్చ్, 27: తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో బోథ్ నియోజక వర్గానికి సురేందర్ రెడ్డి ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థులపై స్పష్టమైన మెజారిటీతో గెలుపొందిన ఆయన విజయం, ఆయన నిబద్ధతకు, కృషికి, న్యాయవాద వృత్తిపై ఉన్న అంకితభావానికి నిదర్శనంగా నిలిచిందనీ, బోథ్ నియోజకవర్గం కు ఇది గర్వకారణం అని ఆత్మ బోథ్ బ్లాక్ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ అన్నారు.బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సురేందర్ రెడ్డి గెలుపు పై హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఉప సర్పంచ్ విజయ రాజ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉమేష్, కాంగ్రెస్ యువ నాయకులు ఆలపాటి అచ్యుతానంద్ హర్షం వ్యక్తం చేస్తూ సురేందర్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలాగే, ఆయన ఈ పదవిలో న్యాయవాదుల సమస్యలను సమర్థంగా పరిష్కరించి, బార్ అసోసియేషన్ ప్రతిష్టను మరింత పెంచుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయానికి తోడ్పడిన బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, నూతన కార్యవర్గ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.సురేందర్ రెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# ఘనంగా జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం. లడ్డు వేలం పాటలో 70 వేలకు దక్కించుకున్న భక్తుడు.



ప్రజా దర్బార్ ప్రతినిధి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారామచంద్రస్వామి కళ్యాణం ఘనంగా జరిగింది ఉదయం స్వామి వారి వేడుకోలు ఆంజనేయస్వామి ఆలయం నుండి వచ్చి పెళ్లి మండపం పైకి స్వామివారిని తీసుకువచ్చారు అర్చకులు వేణుగోపాల చారి నవీన్ చారి మనోహరాచార్యులు కళ్యాణాన్ని నిర్వహించారు శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి పట్టు వస్త్రాలు తలంబ్రాలను పంపించారు అనంతరం లడ్డును వేలం పాట వేయగా 70 వేల రూపాయలకు వంగల లింగారెడ్డి వేలంపాటలో దక్కించుకున్నారు స్వామివారి వ్రతానికి బచ్చు మోహన్ 40 వేల రూపాయలతో మెట్లను చేయించారు సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్ ఎస్సై రాహుల్ రెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు వచ్చిన భక్తులకు 50 వేల రూపాయలకు అశ్విని ఆసుపత్రి డాక్టర్ జి సత్యనారాయణ స్వామి అన్నదానం చేశారు స్వామి వారి కళ్యాణం ఏర్పాట్లను సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఆలయ కమిటీ చైర్మన్ మోతే లక్ష్మారెడ్డి లు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి. డిప్యూటీ తాసిల్దార్ ఎలుసాని లదునూరి హనుమాన్లు. నల్ల పరుశురాములు నిమ్మ సుధాకర్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



గోవిందరావు పేట, మార్చి 27(ప్రజాదర్బార్): గోవిందరావు పేట మండల పరిధిలోని అన్ని గ్రామాల రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు దైవజ్ఞులు నిర్ణయించిన అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణాన్ని జరిపించారు. పిల్లలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా వీక్షించి పునీతులయ్యారు. అలాగే పసర శ్రీరామాలయంలో జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి స్వామి వారికి ఇష్టమైన పానకం తయారీలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మిరియాలు యాలకులు సొంటి తదితర సుగంధ ద్రవ్యాలతో సాంప్రదాయ పద్ధతిలో పానకాన్ని సిద్ధం చేశారు కల్యాణం అనంతరం “అగ్నికుల క్షత్రియ” సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని, పానీయాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పస్ర గ్రామ ప్రజలకు, భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.

# దామరిగిద్ద, కౌకుంట్లలో సీతారాముల కళ్యాణం వైభవం



చేవెళ్ల, మార్చి 27(ప్రజాదర్బార్): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద, కౌకుంట్ల గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. భక్తులందరికీ శ్రీ సీతారాముల ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీపీ మాల్గారి విజయభాస్కర్ రెడ్డి, నాయకులు నత్తి కృష్ణ, ఈడ్డి కనకమామిడి మల్లారెడ్డి, పెంజర్ల అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని దర్శించుకున్నారు.

# బీసీలకు మరియు బీసీ మహిళలకు బిసి రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే పార్లమెంటు అసెంబ్లీ స్థానాలను పెంచాలని డిమాండ్



మార్చి 27 ప్రజా దర్బార్ నాగర్కర్నూల్ టౌన్:బీసీల జనాభా లెక్కలు తేలా కే పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలను పెంచాలి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘము కార్యాలయం లో బీసీ సంక్షేమ సంఘము ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ళ నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘమురాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్మాట్లాడుతు 75సంవత్సరాలుగా రాజకీయంగా అన్యాయానికి గురైన బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్ లు కల్పించకుండా 2021జనాభా ప్రకారం లోక్ సభ అసెంబ్లీ స్థానాలను పెంచితే మరో వంద సంవత్సరాలైన బీసీలకు పాలనలో భాగస్వామ్యం దక్కదని అన్నారు బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి తారీకు నుండి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న దేశ జనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టి జనాభా నిష్పతిన చట్ట సభలలో బీసీలకు మరియు బీసీ మహిళలకు రిజర్వేషన్ లను కల్పించిన తర్వాతే పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరును చూస్తుంటే పార్లమెంట్ స్థానాల పెంచడం లో దేశం లోనిదక్షిణ ప్రాంతానికి అన్యాయం చేసేలా కన్పిస్తున్న దని అనుమానం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్,, యువ సేన జిల్లా అధ్యక్షులు నేష లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సదుర్లతిరుపతయ్య,మహిళా విభాగం అధ్యక్షురా లు రేణుకమ్మ, మౌలాన, రాజు, మధు

# కనులపండువగా సీతారాముల కళ్యాణం. - భక్తులతో పోటెత్తిన ఆలయాలు-



?దండేపల్లి,మార్చి 27(ప్రజా దర్బార్) : దండేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సీతారాముల కళ్యాణ మహోత్సవం కనులపండువగా సాగడంతో భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు మారుమోగిపోయాయి.?మంగళవాయిద్యాలు, వేదమంత్రాల సాక్షిగా అర్చకులు సీతారాములకు శాస్త్రోక్తంగా వివాహ క్రతువును నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయాన్నే స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. సీతమ్మ - రామయ్యల శిరస్సుపై ముత్యాల తలంబ్రాలు పడుతుంటే భక్తులు తన్మయత్వంతో పులకించిపోయారు. భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో చల్లని పానకం, వడపప్పు ,అన్న ప్రసాద వితరణ చేశారు.గూడెం గ్రామంలో నిర్వహించిన కళ్యాణానికి సత్యనారాయణ స్వామి ఆలయ ముఖ్యకార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావ్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సీతారాముల కళ్యాణం వైభవంగా



ఆమనగల్ ప్రతినిధి మార్చి 27 ప్రజా దర్బార్. ఆమనగల్లు మండలం లోని పలు గ్రామాల్లో సీతారాముల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు ప్రతి సంవత్సరం శ్రీరామ పర్వదినాన మండలంలోని అయ సాగరంలో ఆమనగల్ పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో జగ్గారెడ్డి పల్లి లోని శ్రీరామాంజనేయ ఆలయంలో ఆకుతోటపల్లి రామాలయంలో ఈర్ల బండ గుట్టలో సర్పంచ్ నేలపట్ల సంపూర్ణ నరేందర్ రెడ్డి దంపతులు మాజీ సర్పంచ్ రజితమ్మ కూతురు గోలి విజయ కాంత్ రెడ్డి సీతారాముల కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రములు బహుకరించారు కళ్యాణోత్సవం పూజారి శివ ఆధ్వర్యంలో గ్రామ పాలకమండలి గ్రామ యువ నాయకులు గ్రామ మహిళలు ఎంతో కళ్యాణోత్సవానికి హాజరై అన్న ప్రసాదం బహుకరించినటువంటి సింగం సీనయ్య వల్లబ్దాస్ వీరేష్ అన్న ప్రసాదం భక్తులకు చేయించారు ఎంతో ఓపికతో యువజన సంఘాలు ఒట్టి కోట కృష్ణ ఉప సర్పంచ్ ఫోర్సు శ్రీనివాసులు కార్యక్రమం చేశారు గ్రామ పెద్దలు జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రముఖులు నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గ్రామ పంచాయతీ సభ్యులు వనం విజయ్ ముఖ్య కార్యకర్తలు స్వామివారి ఆశీర్వాదం పొందారు

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక



## సీత రాముల కళ్యాణం ..మండల వ్యాప్తంగా వేడుకలు



బెజ్జంకి,మార్చి 27(ప్రజాదర్బార్): శ్రీరామనవమి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండితుల వేద మంత్రాలు,భజనల మధ్య భక్తులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాలను భక్తులు ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.ఈ వేడుకలను చూసేందుకు భక్తులు ఆలయాలకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఆనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయాల్లో తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్బంగా మండల వ్యాప్తంగా ఆలయాల్లో ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం




బీబీపేట్, మార్చి 27, ( ప్రజా దర్బార్ ) : బీబీపేట మండల కేంద్రంలో గల శ్రీ ఆంజనే య స్వామి గుడి ముందు శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు.కల్యాణా నికి బీబీపేట హనుమాన్ మాల ధారణ స్వాములు మా సీత రామయ్య కళ్యాణా నికి తలిచిన తలంబ్రాల తో కళ్యాణాన్ని జరిపించాలనే సంకల్పాన్ని గ్రామస్తులందరు తుల సహకారంతో విరాళాలు సేకరించి, మహిళలు భక్తులు తలంబ్రాలు తీసుకురాగా అట్టి తలంబ్రాలతోనే మొట్టమొదటిసారిగా స్వామివారికి సమర్పించారు. కళ్యాణాన్ని గ్రామ సర్పంచ్ ఎదుల్ల, సాధ్వీక సాయినాథ్ ఉత్సవ విగ్రహ దాత బచ్చు చంద్రశేఖర్, దంపతుల చేతుల మీదుగా కళ్యాణం జరిపించారు. సీతారాముల కల్యాణానికి పూర్తి అన్నదాతలుగా క్రీస్తు శేషులు ఏదుల్ల పున్నమ్మ ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఏదుల్ల శైలజ-పాండురంగారెడ్డి, ఏదుల్ల సరిత- ఇంద్రసేనా రెడ్డి, మరియు దుద్దెల అనసూయ,- రామ చంద్రం, మరియు వారి కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

## తల్లారం గ్రామ పంచాయతీలో సీతారాముల కళ్యాణ వైభవం



చేవెళ్ల, మార్చి 27(ప్రజాదర్బార్): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తల్లారం గ్రామ సర్పంచ్ కావాలి లక్ష్మీ ప్రసన్న శేఖర్ అన్నారు. మండలంలోని తల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని దర్శించుకున్నారు. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లారం గ్రామ పంచాయతీలో సీతారాముల కళ్యాణ వైభవం



చేవెళ్ల, మార్చి 27(ప్రజాదర్బార్): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తల్లారం గ్రామ సర్పంచ్ కావాలి లక్ష్మీ ప్రసన్న శేఖర్ అన్నారు. మండలంలోని తల్లారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం దుద్దాగులో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని దర్శించుకున్నారు. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అబ్రకదబ్ర.. ఒక్క ఆకుతో ఇన్ని లాభాలా..? ఉదయాన్నే ఇలా చేస్తే ఆ రోగాలకు ఓం భీం బుష్ అంతే..

కొందుర్గు మార్చి 27(ప్రజాదర్బార్):-భారతీయ సంప్రదాయంలో తమలపాకుకి ఎనలేని ప్రాముఖ్యత ఉంది. పూజలు, నోములు, వ్రతాలు, కర్మకాండాలు, పెళ్లిళ్లు, శుభకార్యాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలు వంటి ఏ కార్యక్రమమైనా తమలపాకు లేకుండా జరగదు. అలాగే, విందు భోజనాల అనంతరం కూడా తమలపాకును సేవించే ఆచారం మన భారతీయులలో తరతరాలుగా కొనసాగుతోంది. ఈ సంప్రదాయం వెనుక ఏమి శాస్త్రీయ వాస్తవాలున్నాయో అనేక పరిశోధనలు వెల్లడించాయి. 2010వ సంవత్సరంలో, నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, లక్నో వారు తమలపాకుపై జరిపిన 62 పరిశోధనా పత్రాలను విశ్లేషించి, దాని అనేక ప్రయోజనాలను క్రోడీకరించి అందించారు. తమలపాకు మాక్రోఫేజ్ కణాలలో ఫాగోసైటోసిస్ ప్రక్రియను అద్భుతంగా పెంచుతుందని వారు నిరూపించారు. ఫాగోసైటోసిస్ అంటే ఏమిటంటే, మన శరీరం లోపలికి ప్రవేశించిన వైరస్లు, బ్యాక్టీరియాలను మింగేసి నాశనం చేసే ఒక రక్షణ వ్యవస్థ. ఈ వైరస్లు, బ్యాక్టీరియాలను తినేసి భస్మం చేసే రక్షక కణాలనే మాక్రోఫేజ్ కణాలు అంటారు. రక్త పరీక్షలలో కనిపించే మోనోసైట్లు, సైనిక శిక్షణ అనంతరం మాక్రోఫేజ్‌లుగా రూపాంతరం చెందుతాయి. ఈ మాక్రోఫేజ్ కణాలు వైరస్లు, బ్యాక్టీరియాలను మింగేసి సమర్థవంతంగా తొలగిస్తాయి. ఈ ప్రక్రియను తమలపాకు బాగా యాక్టివేట్ చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. తమలపాకుల్లో ఎన్నో పోషకాలు.. తమలపాకులో విటమిన్ సి, ఎ, థయామిన్, నియాసిన్, రిబోఫ్లావిన్, కాల్షియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉన్న తమలపాకులతో.. ఎన్నో సమస్యలను దూరం చేసుకోవచ్చు.. తమలపాకు జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు.. నోటి ఆరోగ్యాన్ని పెంచడం, శ్వాసకోశ సమస్యలను (దగ్గు, జలుబు) తగ్గించడం, గాయాలను మాన్పడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అయితే.. తమలపాకులను నీటిలో మరిగించి ఆ నీరు తాగడం లేదా..నేరుగా కూడా తినవచ్చు.. ఉదయాన్నే తీసుకోవడం చాలా మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తమలపాకులో రసాయన సమ్మేళనాలు తమలపాకులో ఉండే రెండు ముఖ్యమైన రసాయన సమ్మేళనాలు ఈ రోగనిరోధక శక్తి పెంపుదలకు దోహదపడతాయి. అవి హైడ్రాక్సీ చావికాల్, సైటోకైన్ మిమెటిక్ ప్రొటీన్.. ఈ సమ్మేళనాలు ఎముక మజ్జను ఉత్తేజపరుస్తాయి. దీని ఫలితంగా టి-లింఫోసైట్‌లు, బి-లింఫోసైట్‌లు ఉత్పత్తి బాగా పెరుగుతుంది. తమలపాకు సేవించడం వల్ల తెల్ల రక్త కణాలైన లింఫోసైట్ల ఉత్పత్తి పెరగడం, మాక్రోఫేజ్ కణాల ఫాగోసైటోసిస్ సామర్థ్యం మెరుగుపడడం అనే రెండు ప్రక్రియలు ఒకేసారి జరుగుతాయి. ఈ రెండు రసాయన సమ్మేళనాలు ఈ మార్పులకు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు నిరూపించారు. ప్రతిరోజు మన శరీరంలోకి కోట్లాది సంఖ్యలో వైరస్లు, బ్యాక్టీరియాలు ప్రవేశిస్తాయి. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మన రోగనిరోధక వ్యవస్థ అత్యంత చురుకుగా ఉండాలి. ఈ వ్యవస్థను ఉత్తేజపరచడానికి, చనిపోయిన కణజాలం స్థానంలో కొత్త కణాలు పునరుత్పత్తి అవ్వడానికి తమలపాకు వంటివి అవసరం. అయితే, రోజువారీ కిళ్ళీలుగా తమలపాకును తీసుకోవడం మంచిది కాదు. కిళ్ళీలలో ఉండే రసాయనాల ప్రభావం వల్ల దంతాలు పాడైపోతాయి. కాబట్టి, వారానికి ఒకటి లేదా రెండుసార్లు ప్రత్యేక సందర్భాలలో దీనిని సేవించడం ఉత్తమం. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక వ్యవస్థను చురుకుగా ఉంచడానికి తాంబూలం



తీసుకోవచ్చు. తమలపాకులను ఒకటి, రెండు లేదా మూడు ఆకులు తీసుకుని, వాటిని కూరగాయల జ్యూస్ చేసుకునేటప్పుడు గ్రైండర్‌లో వేసి గ్రైండ్ చేసుకుని సేవించడం ఒక సరైన మార్గం. ఈ విధంగా తమలపాకును ఏదో ఒక రూపంలో వారానికి ఒకటి, రెండుసార్లు సేవించడం ద్వారా రక్షణ వ్యవస్థను ఉత్తేజపరచే అద్భుతమైన మెకానిజం శరీరంలో జరుగుతుంది. మన పూర్వీకులు, ఋషులు తమలపాకుకు ఇటువంటి విశిష్ట స్థానాన్ని కల్పించడం వెనుక ఎంతో శాస్త్రీయత ఉందని ఆధునిక శాస్త్రవేత్తలు నిరూపించారు. ఈ సైంటిఫిక్ వాస్తవాలను తెలుసుకోవడం ద్వారా ఈ రోజుల్లో వైరస్లు, బ్యాక్టీరియాలను నాశనం చేసే ఫాగోసైటోసిస్ ప్రక్రియ చురుకుగా జరగడానికి తమలపాకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుర్తించవచ్చు. అయితే.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# ఇంచర్లలో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

ములుగు, మార్చి 27: (ప్రజాదర్బార్): శ్రీరామనవమి పర్వదినాన ఇంచర్ల గ్రామంలో "శ్రీ సీతారామాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ" ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ అధ్యక్షతన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. యువకుల కోలాటాలు, మహిళల సీతారామ నామస్మరణ, ధూప-దీప నైవేద్యాలతో శ్రీ సీతారామ స్వామి గుట్ట ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. పురోహితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు.కళ్యాణం అనంతరం ఉప సర్పంచ్ మామిడి అశోక్‌తో కలిసి సర్పంచ్ మాట్లాడుతూ"రామ రామ రామేతి రమే రామే మనోరమే" వంటి శ్లోకాల శ్రవణం, రామ భజన కీర్తనలు, భక్తకోటి స్తోత్రారాధనల మధ్య కనువిందుగా కళ్యాణం జరిగిందన్నారు. శ్రీరాముడు ప్రజా పరిపాలకుడిగా త్యాగమయ జీవితం గడిపిన చక్రవర్తి అని, లోక కళ్యాణం కోసం కష్టాలను భరించిన సీతారాముల పవిత్ర బంధం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ఉప సర్పంచ్ మామిడి



అశోక్, వార్డు సభ్యులు శ్రీనివాస్, మనోహర్, లక్ష్మణ్, రవి, నరేందర్, రోజా రాణి, లావణ్య, రజిత, విజయ; ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు, ప్రముఖులు, భక్తులు, నాయకులు, మహిళలు, ప్రత్యేకించి యువతకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

## రామ నామ స్మరణతో మారుమేగిన భక్తి సంఘం

ప్రజా దర్బార్ ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 27 : శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ గా జరిగింది, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం సందర్భంగా మార్కండేయ గుడి నుండి ఎదురు కోల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు, మహిళలు ఎదుర్కోళ్లకు సంబంధించిన పండ్లు పలహారాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపు సత్సంగ సదనం వరకు వెళ్లారు , బ్రాహ్మనోత్తములు బ్రహ్మశ్రీ దయానంద్ శర్మ ఆధ్వర్యంలో సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం శుక్రవారం 11: 05 నిమిషములకు అంగ రంగ వైభవంగా ఎంతో వైభవంగా జరిగింది 500 మందికి పైగా ఒకేసారి కూర్చుండి భోజనం తినే విధంగా సరికొత్త హంగులతో శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందా రాజు పేరిట భోజనాశాలను నిర్మించారు ఈ సందర్భంగా భోజనశాలను సత్సంగ సదన అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు, రాములోరి కళ్యాణం సందర్భంగా ఎస్సై రాహుల్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు, సుమారు 800 మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ సందర్భంగా మహిళలు అమ్మవారి కి ఓడి బియ్యం పోసి మొక్కులు



చెల్లించుకున్నారు, అనంతరం పాల్గొన్న భక్త కోటికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, కమిటీ ప్రతినిధులు భూపతి సార్, రాంరెడ్డి , కిషన్ రెడ్డి, ద్యాప దేవయ్య యాదవ్ గంప నాగేంద్రం గుప్తా , రాము గుప్తా, లక్ష్మి నారాయణ గుప్తా, బొమ్మకంటి రాజయ్య గుప్తా, గుండం రాజిరెడ్డి , బండారి బాల్ రెడ్డి ,మేగి నర్సయ్య వంగ గిరిదర్ రెడ్డి ముత్యాల పల్లవి ప్రబాకర్ రెడ్డి పోతు ఆంజనేయులు , గంట వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు, మండల కేంద్రంలో సద్ది మద్దుల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో, రాచర్ల గొల్లపల్లి మూడు గుళ్ళ వద్ద , బండలింగంపల్లి లో , నారాయణ పూర్ లో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పండగ జరిగాయి,

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

గోవిందరావు పేట, మార్చి 27(ప్రజాదర్బార్): గోవిందరావు పేట మండల పరిధిలోని అన్ని గ్రామాల రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు దైవజ్ఞులు నిర్ణయించిన అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణాన్ని జరిపించారు. పిల్లలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా వీక్షించి పునీతులయ్యారు. అలాగే పసర శ్రీరామాలయంలో జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి స్వామి వారికి ఇష్టమైన పానకం తయారీలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మిరియాలు యాలకులు సొంటి తదితర సుగంధ ద్రవ్యాలతో సాంప్రదాయ పద్ధతిలో పానకాన్ని సిద్ధం చేశారు కల్యాణం అనంతరం "అగ్నికుల క్షత్రియ" సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని, పానీయాన్ని స్వీకరించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,జిల్లా



డి.ఎస్.పి కిషోర్, సీఐ దయాకర్, ఎస్సై తాజుద్దీన్ కి విజయవంతం చేసిన పస్ర గ్రామ ప్రజలకు, భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు, తెలిపారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పూజలు నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



ములుగు, మార్చి 27(ప్రజాదర్బార్): శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ములుగు మండలం జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నంపల్లి,ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి, గ్రామాల్లో జరుగుతున్న శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి సీతా రాముల స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామాల ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంద్రత్ జయాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి,యూత్ నాయకులు చందు , విజయ్ యాదవ్, ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య దేవాలయం లో ప్రత్యేక కుంకుమ పూజలు



జగిత్యాల, మార్చి 27, (ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2026 మార్చి 27, చైత్ర మాసం, శుక్ల పక్షం శుక్రవారం నవమి పర్వదినం పురస్కరించుకొని పట్టంములోని మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి శ్రీహరి ఆశీర్వచనములతో బహుకరించారు తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారుఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు సుజాత, శిరిష, గంగవ్వ.అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపల్లి గ్రామ మూడుగుల్ల హనుమాన్ ఆలయంలో రాములోరి కళ్యాణ వేడుకల్లో కెటిఆర్ పూజలు.



పజా దర్బార్ ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 27 : ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని గొల్లపెల్లి బొప్పాపూర్ గ్రామాల మూడుగుళ్ల హనుమాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో సిరిసిల్ల నియోజక వర్గం శాసన సభ్యులు ,బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి ని దర్శించుకొని మొక్కుకున్నారు. ఆలయానికి చేరుకున్న కేటీఆర్ కు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, చీటీ నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బొళ్ళు మల్లయ్య యాదవ్ కుటుంబ సభ్యులు,సర్పంచులు ఇల్లెందుల గీతాంజలి, కొండ రమేష్ గౌడ్ , జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి పాల్గొని కేటీఆర్ తో కలిసి పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలను ఆలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కృష్ణ మాచార్యుల ఆధ్వర్యంలో పలువురు పూజారులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణ అనంతరం పలువురు మహిళలు స్వామి వారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లోఎల్లారెడ్డిపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

# జిల్లాలో గ్యాస్ -ఇంధనం కొరత లేదు,వదంతులు నమ్మొద్దు

### - గ్యాస్ ఇంధనం సరఫరా పై మెదక్ జిల్లా ప్రజలకు కలెక్టర్ భరోసా-అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు-అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి-జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్




మెదక్ ప్రతినిధి,మార్చి 27: ( ప్రజా దర్బార్ ) వదంతులు నమ్మవద్దు గ్యాస్ ఇంధనం సరఫరా పై ఎలాంటి అపోహాలు వద్దని ప్రజలకు సరిపడ గ్యాస్ ఇంధనం నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో, ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారి కి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని. కలెక్టర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ౹గా+ గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉ ందని తెలిపారు. రోజుకు సగటున 3000 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 3500 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 6500 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (౹గా+) సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 ౹గా+ గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 550 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 644 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగాకొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలు వదంతుల కారణంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే ఏర్పడుతున్నాయని తెలిపారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్లు ,, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో ప్రజలు గమ నించాల్సిన విషయం ఏమిటంటే వాహనా ల్లో ఇంధనం తక్కువగా ఉంటే తప్ప బంకు లకు వెళ్లొద్దన్నారు. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వచ్చే ధృవీకరించని వార్తలను ఇతరులకు పంపవద్దన్నారు. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు.వదంతులను నమ్మకుండా సంయమనం పాటిస్తే, ఈ క్యూ లైన్లుమాయమవుతాయి. మన భయం వ్యాపారులకు లాభం కావచ్చు, కానీ సామాన్యుడికి మాత్రం సమ యం, డబ్బు వృథానే. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9391942254. ను సంప్రదించవచ్చునని తెలిపారు

## 18 వ వార్డులో ఘనంగా

# శ్రీరామ నవమి వేడుకలు

### -ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్-మూడువేల మందికి పైగా అన్నదానం





అశ్వారావుపేట మార్చి 27 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయి శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగి పోయింది.ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీరాముని దర్శించుకున్నారు. ఆలయంలో జరిగిన శ్రీరామ కళ్యాణ మహోత్సవంకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు మూడు వేల మందికి పైగా భక్తులకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్ తిరుమల శెట్టి వెంకన్న బాబు, కాంగ్రెస్ నాయకులు తాడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు. శ్రీరాముల వారి కళ్యాణాన్ని, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించా

# జైనూర్లో ఘనంగా శ్రీరామ శోభాయాత్ర - భక్తి సంద్రంగా మారిన పట్టణం







ైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ మార్చ్ 27: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్ర భక్తి ఉత్సాహంతో అద్భుతంగా జరిగింది.ఈ మహోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేశారు. సోను పటేల్ గూడ హనుమాన్ మందిరం వద్ద ప్రారంభమైన శోభాయాత్ర,కొమురం భీమ్ చౌరస్తా,గణేష్ నగర్,శివాజీ నగర్,బాలాజీ నగర్, అంబేద్కర్ చౌరస్తా, సంజీవ్ నగర్ ప్రాంతాల గుండా ఘనంగా సాగింది. శ్రీరాముని నామస్మరణలతో మారుమోగిన వీధుల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొని,ఆధ్యాత్మిక ఉ ల్లాసాన్ని పంచుకున్నారు. ఈ శోభాయాత్రలో హనుమాన్ దీక్ష స్వాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జెండాలు ఎగురవేస్తూ, భజనలు చేస్తూ, ఆడిపాడుతూ భక్తులను ఆకట్టుకున్నారు. వారి ఉత్సాహభరిత పాల్గొనడం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. పట్టణమంతా శ్రీరామ నామస్మరణతో మారుమోగుతుండగా, ప్రతి సంవత్సరం ఈ సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు జైనూర్ సిఐ రమేష్,ఎస్సైలు రవికుమార్, రామకృష్ణ,గంగన్న ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కోడప ప్రకాష్, మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావ్, మాజీ సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్,ఆలయ పూజారి కులకర్ణి పండిత్,గ్రామ పెద్దలు,పటేల్లు,భక్తులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కుంజా రామన్న 22 వ వర్ధంతి - నివాళులర్పించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



ములుగు, మార్చి 27(ప్రజాదర్బార్): ఏ ఎల్ టి వ్యవస్థాపకులు కామ్రేడ్ కుంజా రామన్న 22 వ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మోకాళ్లపల్లి గ్రామంలోనీ వారి స్మారక స్థూపం వద్ద ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ నివాళులు అర్పించి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కుంజా రామన్న మంత్రి సీతక్క కుమారుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ,ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంద్రత్ జయాకర్,యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, ములుగు పట్టణ యూత్ అధ్యక్షుడు అభినయ్ చారి, విజయ్ యాదవ్,యూత్ నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం తగ్గించే అవగాహన







మహాదేవపూర్, ప్రజాదర్బార్ మార్చి 27, .శ్రీరామనవమి సందర్భంగా శ్రీ మందరగిరి వెంకటేశ్వరస్వామి మందిరం దగ్గర ఏర్పాటు చేసిన శ్రీ సీతారామకళ్యాణానికి వచ్చిన భక్తులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే వాతావరణ కాలుష్యం, అనారోగ్య సమస్యలు, జీవవైవిధ్యం దెబ్బతినడం వంటి అనర్థాలను వివరిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా ఆపాలని, వాటి స్థానంలో బయోడిగ్రేడేబుల్ బ్యాగులు వాడాలని కోరడం జరిగింది.. ఈ అవేరనెస్ ప్రోగ్రాంలో బాలుర పాఠశాల ఎన్ జి సీ ఇంచార్జి బి ప్రభాకర్ రెడ్డి,బాలికల పాఠశాల సైన్స్ టీచర్ మడ్క మధు మరియు ఉభయ పాఠశాలల విద్యార్థులు సే నో టూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనే నినాదాలు ఉన్న ప్ల కార్డ్స్ ప్రదర్శించి నినాదాలు చేశారు.ఓ విద్యార్థి వినూత్న ప్రయత్నంలో భాగంగా పలురకాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను అంటించిన డ్రెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్శించాడు.ఏ ఏ ప్లాస్టిక్ వల్ల మనకు హాని జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు.

# మారుతీనగర్‌లో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

మేడిపల్లి,మార్చి 27(ప్రజా దర్బార్) : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలతో అలరారిన ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కల్యాణం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేశ్ యాదవ్, చీరాల నరసింహ, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,బొమ్మక్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షుడు కొరెటి నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్. కృష్ణయ్య,కాలనీ అధ్యక్షుడు అంజయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి పజ్జూరి నరసింహ రెడ్డి, కాలనీ సలహాదారులు సత్యశీల రెడ్డి తదితరులతో పాటు కాలనీ వాసులు భారీగా పాల్గొన్నారు.భక్తుల రద్దీతో మారుతీనగర్ ప్రాంతం భక్తి పారవశ్యంతో కళకళలాడింది.మహిళలు మంగళహారతులతో యువత భజనలతో వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. శ్రీరామనవమి వేడుకలు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి.



# నరసింహపురం గ్రామంలో వైభవంగా సీతారాముల కళ్యాణం




ప్రజాదర్బార్, మోతె, మార్చి 27 మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొండ లక్ష్మయ్య సార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నరసింహాపురం రంగాపురం తండా గ్రామాలకు చెందిన భక్త జనం విశేషంగా అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. భజన బృందం గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, వివిధ పార్టీల నాయకులు శ్రీ సీతారామచంద్ర ప్రభులవారి కల్యాణ వేడుకలో పాల్గొని దైవ ఆశీర్వాదాలు పొందుకున్నారు.వేదమంత్రాల నడుమ కన్నుల పండుగ భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, సునీతమ్మ, తమ్మేటి అశోక్ రెడ్డి, పులి ఈదయ్యా, నల్ల ప్రసాద్, ఉప సర్పంచ్ ఎలమంచి, గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,27, శ్రీరామనవమి సందర్భంగా రంగారెడ్డి నగర్ డివిజన్ లో ని పలు కాలనీలలో నిర్వహించిన వేడుకలకు రంగారెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బి విజయ్ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా చింతల్ విజయనగర్ కాలనీ నందానగర్ గాంధీ నగర్ వెంకట్ రామ్ రెడ్డి నగర్ సంజయ్ గాంధీ నగర్ చిన్నారెడ్డి నగర్ మరియు గురుమూర్తి నగర్ కాలనీలలో నిర్వహించినటువంటి సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## కాగజ్ ఘాట్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 27: కాగజ్ ఘాట్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం కాగజ్ ఘాట్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు వేంనరేందర్ రెడ్డి ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో రామనామ స్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ నిర్వహకులు గ్రామ సర్పంచ్ బాకారం శిల్పా నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మైలారం శ్రీనివాస్, శివశంకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్: సంకేపల్లి రఘునందన్ రెడ్డి



ప్రజా దర్బార్/ తిరుమలగిరి మార్చి 27 తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఏ మోజు గోవిందమ్మ రవీందర్ మరియు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి నరోత్తం రెడ్డి, కందుకూరి గీత బాబు, భూక్య యాకూబ్ నాయక్, జక్కుల రమేష్, పనికర సోమలక్ష్మి యాదగిరి, నాని, ఏమో మధు,కొమ్మిడి కిషోర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పర్వతగిరిలో దోపిడీ కేసులో ఐదుగురికి జైలు శిక్ష

పర్వతగిరి, (ప్రజాదర్బార్), మార్చి 27: పర్వతగిరి మండలంలో సంచలనం రేపిన దోపిడీ కేసులో ఐదుగురు నిందితులకు కోర్టు శిక్ష విధించింది. 2019లో నమోదైన ఈ కేసు (క్రైమ్ నం. 56/ 2019, సెషన్స్ కేసు నం. 267/2019)పై విచారణ జరిపిన న్యాయస్థానం, నిందితులు గువ్వల శివ, అరికాల శ్రీవర్ధన్, చాగంటి వంశీ, దొమాల రాజు, ఎర్ర కార్తిక్‌లను దోషులుగా తేల్చింది. భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 395 (దోపిడీ) కింద నేరం రుజువైన నేపథ్యంలో, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 235(2) ప్రకారం ప్రతి నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేలు జరిమానా విధించింది. పర్వతగిరి గ్రామానికి చెందిన మట్ట మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. అనంతరం పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిందితులను పట్టుకుని కోర్టులో పటిష్టమైన సాక్ష్యాధారాలు సమర్పించారు. ఈ మేరకు కోర్టు తీర్పు వెలువరించగా, నిందితులకు శిక్ష ఖరారైంది.

## - చిట్కుల్‌లో అంగరంగ వైభవంగా

# సీతారాముల కళ్యాణం





పటాన్ చెరు, మార్చి 27, (ప్రజాదర్బార్: పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో శ్రీరామనము సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ సహకారంతో కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా కొనసాగాయి. నీలం మధు సొంత నిధులతో నిర్మించిన ఈ ఆలయంలో గత ఐదు రోజులుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. జలధివాసం, ధాన్యాధివాసం వంటి క్రతువులతో పాటు లోక కళ్యాణం కోసం నిర్వహించిన హోమాలు, యజ్ఞ యాగాదులతో చిట్కుల్ గ్రామం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన స్వామివారి విగ్రహాలకు మహా కుంభాభిషేకం నిర్వహించి, భక్తుల సందర్శనార్థం ఆలయాన్ని సిద్ధం చేశారు. శ్రీరామనవమి రోజున అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. నీలం మధు ముదిరాజ్ దంపతులు తమ స్వగృహం నుంచి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపు గా తీసుకుని వచ్చి స్వామి వార్లకు సమర్పించి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. సీతారాముల విగ్రహాలను చూడముచ్చటగా అలంకరించి ముత్యాల తలంబ్రాలతో సాగిన ఈ కళ్యాణ ఘట్టం భక్తులకు కనువిందు చేసింది.ఈ మహత్తర కార్యక్రమానికి భక్తజనసంద్రం పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఏర్పాటుచేసిన సంగీత విభావరిలో గాయని భవాని ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన గీతాలు



ఆహుతులను విశేషంగా అలరించాయి. ఆలయ ప్రాంగణమంతా జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ప్రముఖ గాయని గాయకులు ఆలపించిన భక్తి పాటలకు మహిళలతో కలిసి నీలం మధు దంపతులు కోలాటం ఆడి ఉత్సాహం పెంచారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. గ్రామస్తులందరి సహకారంతో నూతన ఆలయ నిర్మాణం పూర్తి కావడం, సీతారాముల ప్రతిష్టాపన జరగడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని తెలిపారు. ఆ సీతారాముల దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ పండగలపై ఆంక్షలు ఎందుకు

### ...అసెంబ్లీ లో సమస్యను ప్రస్తావిస్తా...బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎంఎల్ఏ ఏలేటి

నిర్మల్, మార్చి 27(ప్రజాదర్బార్, ప్రతినిధి)నిర్మల్ జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, హిందూ పర్వదినాల నిర్వహణ, ఊరేగింపుల కోసం కోర్టు ను ఆశ్రయించాల్సిన దుస్థితి ఎదురవుతుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ ఎస్పీ వ్యవహార శైలిపై అసెంబ్లీ లో ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టి, ప్రశ్నించనున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీ రామనవమి శోభాయాత్ర ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఊరేగింపునకు సైతం ఆంక్షలు విధిస్తున్న పోలీసుల తీరును ఆయన దుయ్యబట్టారు. అన్ని మతాల పర్వదినాలను జరుపుకొనే వెసులుబాటు ఉన్నా ఒక్క హిందువుల పర్వదినాలపై మాత్రమే ఆంక్షలు విధిస్తున్న ఎస్పీ తీరును దుయ్యబట్టారు. బాసర ట్రిపుల్ ఐటీలో బాలికలను ఉద్దేశించి ఆమె మాట్లాడిన మాటలు ఆమె స్థాయిని దిగజార్చేలా ఉన్నాయన్నారు. గతంలో కూడా ఆంజనేయ.మాల వేసుకున్న భక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. కేవలం ఒక వర్గం కొమ్ముకాస్తూ హిందువులపై అక్రమ కేసులు




బనాయిస్తూ అనుసరిస్తున్న తీరు అనుచితమని అన్నారు. నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయన్నారు. శ్యాంగడ్ లో హత్యకు సంబంధించి ఫుటేజ్ ఉన్నా చర్యలు శూన్యమన్నారు. ఎక్కడ చూసిన గంజాయి వాడకం పెరిగిపోతున్నా అరికట్టడంలో విఫలం అయ్యారని అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఎలాంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.

## రాములోరి కళ్యాణానికి హాజరైన హనుమాన్ భక్తులు

చేవెళ్ల, మార్చి 27(ప్రజాదర్బార్ ): రాములోరి కళ్యాణానికి హనుమాన్ భక్తులుగా హాజరుకావడం మా అదృష్టంగా భావిస్తున్నామని దీక్షపరులు తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో ఉన్న రామాలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కూడా కళ్యాణంలో పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని చాటారు.ఈ సందర్భంగా దీక్షపరులు మాట్లాడుతూ, ఈ పవిత్ర దినాన స్వామివారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నామని, నియమ నిష్ఠలతో దీక్ష కొనసాగిస్తూ శ్రీరాముడి కృప పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు.జయ నినాదాలతో సమూహంగా ఆలయానికి చేరుకున్న భక్తులతో ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.



## పామెన వార్డులో ఘనంగా సీతారాముల కళ్యాణం



చేవెళ్ల, మార్చి 27 (ప్రజాదర్బార్): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో ఉన్న సాయిబాబా దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమానికి 8వ వార్డు కౌన్సిలర్ దావల్ గారి గోపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కళ్యాణోత్సవాన్ని దర్శించుకునేందుకు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కల్లెడలో ఆదర్శ సేవా సమితి సహాయం



పర్వతగిరి,(ప్రజాదర్బార్),మార్చి 27: మండలంలోని కల్లెడ గ్రామంలో ఆదర్శ సేవా సమితి పేద కుటుంబానికి అండగా నిలిచింది. భర్త లేకుండా ఇద్దరు కుమార్తెలతో జీవనం సాగిస్తున్న చినపాక పులమ్మ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇటీవల పెద్ద కుమార్తె వివాహాన్ని కూడా కష్టాల మధ్య నిర్వహించుకోవాల్సి వచ్చింది. సొంత ఇల్లు లేక తాత్కాలిక గుడిసెలో నివసిస్తున్న ఆమె పరిస్థితిని గమనించిన సమితి సభ్యులు స్పందించి రూ 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం కొంత ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సభ్యులు పిలుపునిచ్చారు.

## 8వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలించిన సలహాదారు మజహర్



హాలియా (ప్రతినిధి) మార్చి 27(ప్రజాదర్బార్):-హాలియా మున్సిపాలిటీ స్థానిక 8వ వార్డులో వార్డు కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహియుద్దీన్ పారిశుధ్యం పనులు పరిశీలించి మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని పారిశుధ్య కార్మికులకు ఆదేశించటం జరిగింది.అదేవిదంగా స్థానిక వార్డు ప్రజలతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త ను ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై,ప్రతి రోజు చెత్త వాహనం లోనే చెత్తను వేయాలని మురికి కాలువలలో కవర్లు వేయరాదని ప్రతీరోజు చెత్తని సేకరించె వాహనంలో మాత్రమే చెత్తను వేయాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రావులపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం



చేవెళ్ల, మార్చి 27(ప్రజాదర్బార్ ): మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ దంపతులతో పాటు పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కేసారం నరేందర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై భక్తిశ్రద్ధలతో కళ్యాణోత్సవాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు శ్రీ సీతారాముల ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



దౌల్తాబాద్ మార్చి 27(ప్రజాదర్బార్)దౌల్తాబాద్ మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఆలయంలో కన్నుల పండుగగా శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామ పుర వీధులలో డప్పు చప్పులతో స్వామివార్లను ఊరేగింపు నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో అందంగా అలంకరించిన కళ్యాణ మండపంలో అర్చకులు కళ్యాణ క్రతువును జరిపించారు. కమనీయ కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను,అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్, ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## - భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు - వైభవంగా సీతారాముడి కల్యాణం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 27: యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని 17 మండలాల పరిధిలోని పలు గ్రామాలు,పట్టణాల్లో ఉన్న శ్రీరామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.వేడుకల సందర్భంగా ఆలయాలను పూలతో,విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వాగత తోరణాలు,రంగవల్లులు ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.కొన్ని ప్రాంతాల్లో హరిదాసులు,భజనమండళ్లు రామనామస్మరణతో భక్తులను ఆహ్లాదపరిచారు.
సీతారాముల కల్యాణోత్సవం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా తీసుకువచ్చి ఆలయాలలో ప్రతిష్ఠించారు.మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య,భాజా భజంత్రీల నాదాలతో,ముత్యాల తలంబ్రాల వర్షంలో సీతారాముల దివ్య కల్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు.
స్థానిక యువకులు,సేవా సంస్థలు స్వచ్ఛందంగా సేవలు అందించి భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది.మొత్తంగా జిల్లా అంతటా శ్రీరామనవమి వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో,భక్తి పరవశంతో ఘనంగా ముగిశాయి.

# హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ప్రియాన్ష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 27: భువనగిరి పట్టణంలో వీధి కుక్కల దాడి ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. తారకరామ్ నగర్ ప్రాంతానికి చెందిన మూడేళ్ల బాలుడు ప్రియాన్ష్‌పై గురువారం జరిగిన కుక్కల దాడిలో అతను తీవ్రంగా గాయపడి ఒక కన్నుకోల్పోవడం స్థానికంగా కలకలం రేపింది.వెంటనే కుటుంబ సభ్యులు బాలుడిని హైదరాబాద్‌కు తరలించగా,బంజారా హిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహిం చారు. ప్రస్తుతం బాలుడు వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నాడని,అతని ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. అయితే కుడి కంటి చూపు తిరిగి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు సమాచారం. కొద్ది రోజుల తర్వాత బాలుడికి కృత్రిమ కన్ను అమర్చనున్నట్లు తెలిపారు. కాగా శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి బాలుడిని పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.బాలుడికి అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందిస్తామని,వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు.ఈ ఘటనపై ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,ఇది చాలా బాధాకరమని పేర్కొన్నారు.భవిష్య త్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.
పట్టణం లో వీధి కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించి,స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామని వెల్లడించారు.అలాగే ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.
ఇదిలా ఉండగా,ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చిన్నారులు,వృద్ధులు బయటకు రావడానికి భయపడుతు న్నారని,అధికారులు వెంటనే చర్యలు తీసుకుని వీధి కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ బొట్టుపల్లి క్రిష్ణవేణి హరీష్



పెంచికల్ పేట్,మార్చి 27, ప్రజాదర్బార్ : దరోగపల్లి గ్రామపంచాయతీలోని ఎస్టీ కాలినిలో చాలా కాలంగా రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురద, గుంటల వల్ల తీవ్ర సమస్యలుఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గమనించిన సర్పంచ్ బొట్టుపల్లి క్రిష్ణవేణి హరీష్ వెంటనే చర్యలు తీసుకుని, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణానికికొబ్బరి కాయ కొట్టి, భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ నాణ్యమైన పనులు జరిగేలా స్వయంగా పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. మున్ముందు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డ్ సభ్యులు సౌందర్య శేఖర్, సువర్ణ విలాస్ మరియు గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

## - అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణం - భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ప్రజలు

(ప్రజాదర్బార్/ మహబూబునగర్): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శ్రీరామనవమి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా పాలమూరు నగరంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పట్టణాలు పల్లెలలో శ్రీరామనవమి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పక్షం రోజుల ముందే ఆలయాలన్నీ శుభ్రపరిచి సున్నం రంగులు వేశారు. జిల్లా కేంద్రం లోని రామాలయం తో పాటు కాటన్ మిల్లు సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, టీడీగుట్ట తిరుమలనాథ స్వామి ఆలయం, రామ్ మందిర్ చౌరస్తాలోని రామాలయం, నగరంలోని 60 డివిజన్ల లోని ఆంజనేయస్వామి ఆలయాలు, శ్రీకృష్ణ మందిరం, ఇలా అన్ని మందిరాలలో శ్రీరామనవమి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని రామాలయం, కోయిలకొండ మండల పరిధిలోని రామకొండ దేవాలయం తో పాటు జడ్చర్ల, దేవరకద్ర, వనపర్తి ,గద్వాల, నాగర్ కర్నూల్ ,అచ్చంపేట, కల్వకుర్తి ,షాద్నగర్ ,కోడంగల్, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాలు గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

# మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



మాడ్గుల మార్చి27(ప్రజాదర్బార్): మాడుగుల మండలంలోని గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు హంగు ఆర్భాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆర్కపెల్లి గ్రామం నుండి రామదండు బ్యాండు మేళాలతో సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి భారీ బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు.

# చలివేంద్రం ప్రారంభం



మహబూబ్‌నగర్. మార్చి27(ప్రజాదర్బార్):–మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్ కొండ మస్తాన్ ఆటో మొబైల్ ఆధ్వర్యంలో చాన్ ఫాష ఏర్పాటు చేసిన చలి వెంద్రం ను కోయిల్ కొండ సర్పంచ్ సుజాత ఆనంద్, కాన్గు బండ తండా సర్పంచ్ సందీప్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడంలో ప్రజల దాహార్తి తీర్చడంమహా పుణ్యం అని అన్నారు. అదేవిధంగా చలి వేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగు నీటిని అందించడం పట్ల వారు చాన్ ఫాష ను అభినందించారు..ఈ కార్యక్రమం లో డిప్యూటీ సర్పంచ్ తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ గౌడ్, భాస్కర్, రాఘవేందర్, యూనుస్ ఆలీ తదితరులు పాల్గొన్నారు....

# దోమకొండలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి తీగల తీర్మల్ గౌడ్



కామారెడ్డి జిల్లా దోమకొండ,మార్చ్ 27 ( ప్రజా దర్బార్) దోమకొండ గడికోట ఆవరణలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం మాజీ జెడ్పిటిసి తీగల తీర్మల్ గౌడ్ ప్రారంభించారు . ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమే అని అన్నారు. ఆటల పోటీలలో పాల్గొనడం వల్ల క్రీడాకారులకు శారీరక దారుఢ్యం చేకూరుతుందని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీ యం అన్నారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆర్టిఐ కమిషనర్

యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 27(ప్రజాదర్బార్): తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవ మి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, పెండెం శ్రీనివాస్, ఎలగల రాజయ్య ,ఆకుల దేవయ్య, ఆగ చారి, కట్కూరి వెంకటేష్, కందుకూరి బాల్రాజ్, బొల్లారం జగదీష్, కందుకూరి లక్ష్మణ్ ,ఆకుల వెంకటేష్, పాముల రాజు గౌడ్,,గుండెబోయిన బలరాం ,అరిగే మైపాల్,ఆకుల సైదులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... కరెంట్ షాక్ తో రైతు మృతి

## - న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ధర్నా-జనగాం - సూర్యాపేట జాతీయ రహదారి దిగ్బంధం





నాగారం ప్రజాదర్బార్:(మార్చి 27 ) విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కరెంట్ షాక్కు గురై రైతు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే నాగారం బంగ్లా గ్రామానికి చెందిన కన్నెబోయిన యాదయ్య తండ్రి వెంకటయ్య వయసు (55) నాగారం శివారు పరిధిలోని పెద్ద చెరువు సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టడానికి గురువారం మధ్యాహ్నం వెళ్ళాడు. చీకటి పడిన తన తండ్రి ఇంటికి రాకపోవడంతో వెతుక్కుంటూ యాదయ్య కుమారుడు లింగస్వామి పొలం దగ్గరికి వెళ్ళగా నిర్జీవ స్థితిలో పడి ఉన్న తన తండ్రిని ముట్టుకోగా తనకు కూడా కరెంట్ షాక్ తగలడంతో అప్రమత్తమై తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.తన తండ్రి విద్యుత్ షాక్ తగలడంతో స్పృహ కోల్పోయాడని గమనించి తన బంధువులకు ఫోన్ చేసి విషయం చెప్పగా విద్యుత్ అధికారులకు సమాచారం తెలియజేసి విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. ఎల్ టి లైన్ సాగి సన్నబడి ఉండడం వలన ఇదివరకు రెండుసార్లు తెగిపడిందని సాగిన వైరు స్థానంలో కొత్త వైరు అమర్చాలని రైతులు ఎన్నిసార్లు లైన్మెన్ కు చెప్పినప్పటికీ వినిపించుకోకుండా తెగిన వైరునే మళ్లీ అతికించి పెట్టడంతో తిరిగి తెగి కింద పడిపోయిందని, తన వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టడానికి వెళు న్న క్రమంలో తెగి కిందపడి ఉన్న వైరు కనపడక కాలుకు తగిలి కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారని తన తండ్రి మృతికి కారణం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని మా కుటుంబానికి న్యాయం చేయాలని యాదయ్య కుమారుడు లింగస్వామి కోరారు.మృతునికి ఇద్దరు కుమారులు భార్య ఉన్నారు. కన్నెబోయిన యాదయ్య మృతికి కారణమైన విద్యుత్ ఏఈఈ లైన్మెన్ లపై చర్యలు తీసుకోవాలని యాదయ్య ఇంటిముందు జనగాం – సూర్యాపేట జాతీయ రహదారి 365 బి పైన కుటుంబ సభ్యులు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. 15 డీడీలు కట్టిన విద్యుత్ అధికారులు పట్టించుకునే స్థితిలో లేరని, విద్యుత్ వైర్లు చేతికి అందే అంత ఎత్తులో ఉన్నాయని గతంలో పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని సహచర రైతులు గ్రామస్తులు విద్యుత్ అధికారుల తీరు పట్ల మండిపడ్డారు. అధికారులతో మాట్లాడి మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని ఎస్సై హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# సోలార్‌పై అపోహలు విడిచిపెట్టాలి

## ఉన్నతాధికారి గంధం రాజేందర్



నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి27 సోలార్ విద్యుత్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను నమ్మకుండా, నిజాలను తెలుసుకుని వినియోగం పెంచుకోవాలని సోలార్ వరంగల్, మానుకోట ములుగు జిల్లాల ఉన్నతాధికారి గంధం రాజేందర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోలార్ ప్యానెల్స్ వర్షం లేదా మబ్బుల్లో కూడా కొంత మేర విద్యుత్ ఉత్పత్తి చేస్తాయని తెలిపారు. సోలార్ సిస్టమ్ ప్రారంభంలో ఖర్చుతో కూడుకున్నప్పటికీ, కొన్ని సంవత్సరాల్లోనే పెట్టుబడి తిరిగి వస్తుందని, దీర్ఘకాలంలో ఇది లాభదాయకమని చెప్పారు. ప్యానెల్స్‌కు ఎక్కువ మెయింటెనెన్స్ అవసరం లేదని, సాధారణంగా శుభ్రపరిచితే సరిపోతుందని వివరించారు. చిన్న ఇళ్లకు కూడా సోలార్ సిస్టమ్స్ అందుబాటులో ఉన్నాయని, ఇంటి అవసరానికి అనుగుణంగా ఎంపిక చేసుకోవచ్చని అన్నారు. మంచి నాణ్యత గల ప్యానెల్స్ దీర్ఘకాలం పనిచేస్తాయని తెలిపారు.ప్రభుత్వ సబ్సిడీలను వినియోగించుకుని, నమ్మకమైన సంస్థల ద్వారా ఇన్‌స్టాలేషన్ చేయించుకోవాలని ఆయన తెలిపారు.

# మండలంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం....

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు....

పెంచికల్ పేట్, మార్చి 27,ప్రజాదర్బార్ : పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి కోదండ రామాలయంలో, ఎల్లూర్ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో, చెడ్వాయి ఉగ్ర ఆంజనేయ ఆలయంలో మరియు కొండపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేదికపై సీతారాముల పరిణయ వేదిక అంగరంగా వైభవంగా ముస్తాబు చేశారు. శ్రీ సీతారాముల కల్యాణం తిలకించేందుకు మండలంలోని ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాలలో ఇతర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి రావడం జరిగింది. ఆలయంలో కల్యాణ బ్రహ్మోత్సవం బాజా బాజింత్రిలనడుమ మంగళ వాయిద్యాలతో అట్ట హాసంగా కొనసాగింది. రాములోరి కల్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా కన్నులారా వీక్షించి తరించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. అర్చకులు భగవంతుని వంశ క్రమాన్ని, గోత్ర నామాలను చదువుతూ పెళ్లికి ముందు వధూవరుల పక్షాన వాదోపవాదాలు చేసుకునే ఈ ఎదుర్కోలు ఘట్టం అత్యంత ఆసక్తికరంగా సాగింది. ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కారిక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, కమిటీ సభ్యులు,హనుమాన్ స్వాములు,





భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గండిడ్‌లో ఆధ్యాత్మిక చింతనతో శ్రీరామనవమి వేడుకలు

### -వెల్లివిరిసిన మత సామరస్యం.

మహబూబ్‌నగర్. మార్చి27. (ప్రజాదర్బార్): మహబూబ్‌నగర్ జిల్లా పర్గి నియోజకవర్గంలో ని గండిడ్ మండల కేంద్రములో అంజనేయ స్వామి దేవాలయం లో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అట్టహాసంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలుగానే కాకుండా, మత సామరస్యానికి అద్దం పట్టే అరుదైన దృశ్యానికి వేదికయ్యాయి. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని, కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండాలనే గొప్ప సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి. ముఖ్యంగా ఈ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు సిరాజ్ మరియు అతహర్ హుస్సేన్, బాబర్లు స్వచ్ఛందంగా పాల్గొని తమ సోదరభావాన్ని చాటుకున్నారు. . మతం ఏదైనా మానవత్వం ఒక్కటేనని, ఇలాంటి ఐక్యత సమాజానికి ఎంతో అవసరమని సర్పంచ్ భగవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి. అబ్రహం, అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న ఈ సామరస్య వాతావరణాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల విజయవంతంలో గ్రామ యువకులు కేశవులు దంపతులు , శ్రీనివాస్, మోర హన్మంతు, జోగు కృష్ణ, కుమ్మరి శ్రీను జ్యోతి. బలవడతలు దంపతులు, చెందయ్య. నర్సింహా రెడ్డి, కుమ్మరి రాములు. రాఘవేంద్ర చారి పురోహితులు యాదయ్య చర్య ఆధ్వర్యంలో గ్రామంలో స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.





# కామారెడ్డి పట్టణంలో శ్రీరామ కల్యాణ మహోత్సవం ఘనంగా..

### భక్తుల ఉత్సాహం అద్భుతం!

కామారెడ్డి, 27 మార్చి, (ప్రజాదర్బార్ ప్రతినిధి): శ్రీరామనవమి సందర్భంగా గంజు వార్తక సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలో శ్రీ సీతారామ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు భక్తి మహిమలతో ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్య లో భక్తులు బారులు తీరారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో కల్యాణ తంతువు ఘటించా రు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవా నికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రామమందిర్ ఆలయంతో పాటు వివిధ కాలనీల్లో శ్రీ సీతారామ కల్యాణ వేడుకలు జరిగాయి. భక్తులకు అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమాలు సజాగ్రతగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం విజయ వంతమైంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్మన్ గోదావరి తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యే లు, కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారు లు, ఆలయ ధర్మ కర్తల మండల సభ్యులు, పాల్గొ న్నారు. భక్తి భజనలు, వేద మంత్రాలతో కల్యాణోత్సవం ముగించారు. 45వ వార్డ్ కౌన్సిలర్ పిట్ల వేణుగోపాల్ ఆలయ పరిసరా లలో శుభ్రత కోసం నిలబడి పనులు చేయించాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్మన్ గోదావరి తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, వివిధ





శాఖల అధికారులు, ఆలయ ధర్మ కర్తల మండల సభ్యులు, పాల్గొన్నారు. భక్తి భజనలు, వేద మంత్రాలతో కల్యాణోత్సవం ముగించారు.

# జైనూర్లో ఘనంగా శ్రీరామ శోభాయాత్ర

### -- భక్తి సంద్రంగా మారిన పట్టణం

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ మార్చ్ 27: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్ర భక్తి ఉత్సాహంతో అద్భుతంగా జరిగింది. ఈ మహోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేశారు. సోను పటేల్ గూడ హనుమాన్ మందిరం వద్ద ప్రారంభమైన శోభాయాత్ర,కొమురం భీమ్ చౌరస్తా,గణేష్ నగర్,శివాజీ నగర్,బాలాజీ నగర్, అంబేద్కర్ చౌరస్తా, సంజీవ్ నగర్ ప్రాంతాల గుండా ఘనంగా సాగింది. శ్రీరాముని నామస్మరణలతో మారుమోగిన వీధుల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొని,ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని పంచుకున్నారు. ఈ శోభాయాత్రలో హనుమాన్ దీక్ష స్వాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జెండాలు ఎగురవేస్తూ, భజనలు చేస్తూ, ఆడిపాడుతూ భక్తులను ఆకట్టుకున్నారు. వారి ఉత్సాహభరిత పాల్గొనడం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. పట్టణమంతా శ్రీరామ నామస్మరణతో మారువోగుతుండగా, ప్రతి సంవత్సరం ఈ సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు జైనూర్ సిఐ రమేష్,ఎస్సైలు రవికుమార్, రామకృష్ణ,గంగన్న ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మేజర్







గ్రామపంచాయతి సర్పంచ్ కోడప ప్రకాష్, మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావ్, మాజీ సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్,ఆలయ పూజారి కులకర్ణి పండిత్,గ్రామ పెద్దలు,పటేల్లు,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం

### – కళ్యాణానికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించిన
### – గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురే ష్ రెడ్డి



లక్ష్మీదేవపల్లి మార్చి 27 ప్రజా దర్బార్: భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల పేటచెరువు గ్రామ రామాలయం శ్రీసితా రాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా



సురే ష్ రెడ్డి ఆయన టీం సభ్యులు తరపున రామచంద్రపురం (గుడిపాడు) గ్రామస్తు లు భక్తులు కలిసి సమర్పించారు. ఆలయ మర్యాదలతో పేటచెరువు గ్రామస్తులు కమిటీ సభ్యులు సన్నాయి మేళాలతో స్వాగతం పలికి శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న జి.ఎస్.ఎస్.రాష్ట్ర యువజన నాయకు లు అరేం ప్రశాంత్, కోరేం రమేష్,అరేం మహేష్, పేట చెరు వు ఆలయ కమిటీ సభ్యులు జరబన సీతారా ములు,రేనాటి శ్రీను,కంసాల కృష్ణయ్య, పరిమ నాగభూషణం,కొంటెముక్కుల శ్రీను,ఏటికూరి నరేష్, పేట చెరువు ఆల య అర్చకులు సత్యమోహనపాణి ప్రసా ద్ శర్మ, గ్రామస్తులు,గుడిపాడు గ్రామ పూజారి చంటిబాబు,శెట్టిపల్లి బాబురావు,సోడే మధు,తదితరులు మహిళా భక్తురాలు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్ధరణకు చేయూత నివ్వాలి





### కృష్ణ భక్తుడు ఎర్రోళ్ల నరేష్ - న్యాయవాది

కామారెడ్డి జిల్లా దోమకొండ మార్చి 27(ప్రజా దర్బార్): కామారెడ్డి జిల్లా మాచారెడ్డిలో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్ధరణకు చేయూత నివ్వాలని కృష్ణభక్తుడు ఎర్రోళ్ల నరేష్ న్యాయవాది కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలసిన సుమారు 500 ఏళ్ల నాటి పురాతమైన వేణు గొపాలస్వామీ (శ్రీకృష్ణుడి) ఆలయం నేడు సరైన ఆదరణ లేక శిథిలావస్థకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత మహిమ గల వేణుగోపాల స్వామి ఆలయంలో ధ్వజ స్తంభం లేక పోవడం భక్తులను కలిసి వేస్తుందని అన్నారు. గతంలో తాను యువతతో కలిసి ఆలయంలో పారిశుద్ధ్య కార్య క్రమం నిర్వహించినట్లు తెలిపారు. అయినా నాటి నుంచి నేటి వరకు ఏలాంటి శాశ్వత పునరుద్ధీకరణ మరియు ధ్వజస్తంభ ఏర్పాటు కార్యక్రమం జరగడం లేదూ. అందుకని ఆలయ పునరుద్ధరణకు దాతల సహాయం ఎంతో అవసరం అని అన్నారు. మన పూర్వీకులు అందించిన ఈ అధ్యాత్మకమైన సంపాదన కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు , దేవాదాయశాఖ , గ్రామ పెద్దలు పెద్ద మనసుతో దాతలు , ఆధ్యాత్మిక చింతన గల వారు స్పందించి ఈ పుణ్య కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణుడి మందిరాన్ని స్వయంగా దర్శించుకుని మన పురాతనమైన దేవాలయం కాపాడుకొని మన సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం అని కోరారు.

# సీతారాములు దేశానికి ఆదర్శం

### – తాటిపాములలో
### ఘనంగా సీతారాముల కల్యాణం
### – శ్రీరాముడి జీవితాన్ని
### యువత ఆదర్శంగా తీసుకోవాలి
### – పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు
### సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా

శ్రీరంగాపూర్ మార్చి 27(ప్రజాదర్బార్): శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో సీతారామ కల్యాణోత్సవంలో సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్,సర్పంచ్ శిరీష మధు ఉపసర్పంచ్ కుర్మన్న పాల్గొన్నారు ఈ సందర్భముగా శంకర్ గౌడ్ మాట్లాడుతు

రామాయణంలో రాముడి ప్రాముఖ్యత అత్యంత కీలకమైనది. రాముడు కేవలం ఒక పాత్ర కాదు,ఆ ఇతిహాసానికి ఆత్మ వంటివాడు. వాల్మీకి రామాయణంలో రాముడి పాత్ర యొక్క ప్రాముఖ్యత

ధర్మానికి సజీవ రూపం. కష్టాల్లో ఉన్నప్పుడు కూడా సత్యం మరియు ధర్మం తప్పకుండా ప్రవర్తించడం రాముడి ప్రధాన లక్షణం.

ఆదర్శ పురుషుడు రాముడు ఆదర్శ కుమారుడిగా,ఆదర్శ సోదరుడిగా,ఆదర్శ భర్తగా మరియు ఆదర్శ రాజ్యాధినేతగా




నిలిచాడు. ఆదర్శ పురుషుడు శ్రీరాముడు జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.'రామరాజ్యం' అంటే ఆదర్శవంతమైన సుపరిపాలనకు సంకేతం.

రాముడు మనిషిగా జీవించి, ప్రేమాభిమానాలను ఎలా పంచాలో, కష్టాలను ఎలా ఎదుర్కోవాలో తన జీవితం ద్వారా చూపించాడు అన్నారు. శ్రీరామ నవమి సందర్బముగా రాముడి జీవితాన్ని మనందరం స్పూర్తి గా తిసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి శిరీష మధు ఉపసర్పంచ్ కూర్మన్న,కుమ్మరి ఆంజనేయులు,బ్యారం బాలరాజు,రాములు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ రిపోర్టర్ సిరాజ్ ను పరామర్శించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 26 ( ప్రజా దర్బార్) వనపర్తి జిల్లా ఉర్దూ రిపోర్టర్ సిరాజ్ కొద్ది రోజుల క్రితం తన ఇద్దరు పిల్లలు చనిపోయిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సిరాజ్ ను పరామర్శించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ చీూఖ× అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు నారాయణ, పాండు రావు, విజయ భాస్కర్ రెడ్డి, ఎంట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు కాపాడే అపర సంజీవని 108

- ఆపద సంభవిస్తే అర నిమిషంలో చెంతకు..
- కాల్ రాగానే కర్తవ్య దీక్షలో సిబ్బంది
- విధిలో అలసినా..
- ప్రాణాలు కాపాడామనే సంతృప్తి



ఈఎంఈ రాజకుమార్



ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్

ములుగు, మార్చి 27(ప్రజాదర్బార్):
ఆపద వస్తె అరనిమిషంలో చేరుకునే అపర సంజీవని 108 ఎన్నో ప్రాణాలకు జీవధారగ నిలుస్తూ ప్రమాదం జరిగిన బాధితులకు ప్రాణాలను పోస్తుంది. అలాంటి 108 ప్రతీ సంవత్సరం ఎంతో మందికి ప్రాణాలను కాపాడుతూ అభయ హస్తంగా నిలుస్తూ ఆపత్కాలంలో మరణాలు జరగకుండా కాపాడుతూ 108 సిబ్బంది ప్రజల్లో ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. ములుగు జిల్లా లో 2025 నుండి 2026 సంవత్సరంలో 108 చేసిన సేవలను చూస్తే.. ఎంతోమందికి జీవితాలు అందించిన 108 నిజంగానే అపర సంజీవని...



యాక్సిడెంట్ కేసులు-1569, ప్రెగ్నెన్సీ కేసులు-2461, అన్ కాన్షియస్ కేసులు-827, కడుపు నొప్పి కేసులు-2437, శ్వాసకోశ సంబంధ వ్యాధులు-1251, డొమెస్టిక్ యాక్సిడెంట్ కేసెస్-953, గుండె సంబంధిం చిన కేసులు హార్ట్ ఎటాక్-932, పాయిజనింగ్ కేసులు పురుగు మందులు-863, మూర్ఛ ఫిట్స్ కేసులు-647, ఆత్మహత్య ప్రయత్నం సూసైడ్ కేసులు -368, పెరాలసిస్ కేసులు-271, ఎనిమల్ అటాక్ జంతువుల దాడి-445, బర్నింగ్ కేసెస్ - 46, ఇతర వ్యాధులు సంబంధించినవి-5816,ములుగు జిల్లా మార్చి -2025 నుండి ఫిబ్రవరి-2026 సంవత్సరానికి ములుగు జిల్లా మొత్తం 108 అంబులెన్స్ లో చేసిన కేసులు సంఖ్య మొత్తంగా 18886 లుగా 108 సిబ్బంది సేవలుగా ఉన్నాయి.

**ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్:**
ఆపద సమయంలో ప్రజలకు నేనున్నానని, ప్రాణాలకు రక్షణ, భరోసా కల్పించేది 108 అని అన్నారు.ప్రతీ ఒక్కరు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**ఈఎంఈ రాజు కుమార్:**
అత్యవసర పరిస్థితుల్లో కాల్ రాగానే ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని ప్రమాద తీవ్రత తగ్గించడంతో పాటు ప్రాణాలను కాపాడే మహోన్నతమైన
బాధ్యత మాపై ఉంటుందని ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా చేరుకుని ప్రాణాలను కాపాడేలా 108 పనిచేస్తుందని అందుకు బాధ్యతగా మా విధులు నిర్వహిస్తుంటామని అన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతా రాముల కళ్యాణోత్సవం..

**భక్తులతో పోటెత్తిన పట్టణంలోని పలు ఆలయాలు**
**- జై శ్రీరామ్ నామస్మరణలతో యువకులు, భక్తుల తన్మయత్వం.**
**- కోదండ రామాలయం లో అన్నప్రసాద వితరణ చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దంపతులు.**
**- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన మందమర్రి ఏరియా జి ఏం ఎన్. రాధాకృష్ణ దంపతులు.**





రామకృష్ణాపూర్ మార్చి 27 (ప్రజాదర్బార్ )
శ్రీ రామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని మున్సిపల్ పరిధిలోని శ్రీ విజయ గణపతి దేవాలయం,అమరవాది హనుమాన్ ఆలయం, తిమ్మాపూర్, శేషపల్లి లోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాలలో శ్రీ శ్రీరామా చంద్రమూర్తికి ఉదయం ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలతో స్వామి వారికి ప్రత్యేక అలంకారంలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. ఆర్కేపి కోదండ రామాలయంలో వేదపండితులు అంబాప్రసాదు,ఆలయ అర్చకుల వేదమంత్రోత్సరాలతో,మేళ తాళాల,మంగళ వాయిద్యాల మధ్య కన్నుల పండగగా కళ్యాణ వేడుకలను ఘనంగా జరిగాయి.భక్తులు పూర్తి ఆధ్యాత్మికంగా జై



శ్రీరామ్ అంటూ తన్మయత్వంతో పులకరించిపోయారు.
మందమర్రి ఏరియా జెనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. భక్తులు కళ్యాణ ఘట్టాన్ని వీక్షించి శ్రీ సీతారామచంద్ర మూర్తులను అక్షింతలతో దర్శించుకొని ఆనందాలతో పరవశించారు. అనంతరం ఆలయ సన్నిధానంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. రామిడి శ్యామల రాజన్న దంపతులు స్వాముల వారికి ప్రత్యేక నైవేద్యం ( ప్రసాదం) ను సమర్పించారు.
శెట్టి బలిజ ( గౌడ ) కుల సంఘం ఆధ్వర్యంలో భక్తులకు చల్లని మజ్జిగను అందించారు. సహకారాలందించిన సింగరేణి యాజమాన్యానికి,రెస్క్యూ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి, పట్టణ పోలీస్ సిబ్బందికి ఆలయకమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యువకులు, భక్తుల పెద్దఎత్తున జై శ్రీరామ్,జై హనుమాన్ అంటూ భక్తి పరవశంతో తన్మయత్వం పొందారు.

# ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు ఘనస్వాగతం





బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 27:
బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ బీపీఎల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్లో హెలీకాప్టర్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి, కుటుంబసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు శుక్రవారం చేరుకోవడంతో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖలతో పాటు జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్రిజ్లు ఘనస్వాగతం పలికారు. భద్రాచలంలో సీతారాముల కల్యాణానికి వచ్చిన వారు ఉదయం 10.42 గంటలకు హెలికాప్టర్ దిగారు.
అనంతరం ఐటీసీ గెస్ట్హౌస్కు చేరుకుని 10.50 గంటలకు సారపాక నుంచి భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి రోడ్డుమార్గాన కాన్వాయ్లో తరలివెళ్లారు.
అనంతరం కల్యాణతంతు ముగించుకుని అక్కడ ఆలయ అభివృద్ధి పనులకార్యక్రమంలో పాల్గొని తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు సారపాకలో హెలీప్యాడ్ వద్దకు చేరుకోగా మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేల వీడ్కోలు పలకగా హెలీకాప్టర్లో హైదరాబాద్కు తిరుగుపయనమయ్యారు.

# సిర్సనగండ్లలో సీతారాముల కల్యాణోత్సవం

## స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి జూపల్లి





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 27 (ప్రజాదర్బార్) నాగర్ కర్నూలు జిల్లాలో సిర్సనగండ్ల: చారిత్రాత్మక పుణ్యక్షేత్రమైన సిర్సనగండ్లలో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. లోక కల్యాణం కోసం జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులుపూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను, ముత్యాలతలంబ్రాలను మంత్రి జూపల్లి కృష్ణారావుసమర్పించారు. అనంతరంస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య అర్చకులు సీతారాములకల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకనుతిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది.దక్షిణ అయోధ్యగా తీర్చిదిద్దుతాం అని మంత్రి జూపల్లి అన్నారుపూజా కార్యక్రమాల అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సిర్సనగండ్ల క్షేత్రానికి ఉన్న విశిష్టతను కాపాడుతూ, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈపుణ్యక్షేత్రాన్ని పర్యాటక పరంగా కూడాఅభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికతో అపూర్వస్పందన

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

హైదరాబాద్, ప్రజాదర్బార్, మార్చి 27: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికకు అనూహ్యస్పందన లభిస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ వార్డు మెంబర్ నుండి మంత్రి వరకు అందరి భాగస్వామ్యంతో, ఈ కార్యక్రమం అప్రతిహతంగా కొనసాగుతుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యకరణకు విశేష స్పందన లభిస్తుందని, 20 రోజుల్లోనే అనగా మార్చి 6 తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాలలో కలిపి 1,06,598 ఫైళ్ళ క్లియరెన్స్ జరగడం ఒక రికార్డు అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెండింగ్ లోఉన్న అన్ని పనులను పూర్తిచేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని, 99 రోజులు పాటు నిర్వహించనున్న శానిటేషన్ డ్రైవ్ కువిశేష స్పందన వస్తుందని, వార్డు మెంబర్లు, మంత్రులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి చేరిన లెక్కల ప్రకారం మొత్తం 455.44 టన్నుల ఘనవ్యర్థాలను తొలగించినట్లు, మార్చి 19 నుండి 22 వరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 70 లక్షల మంది రైతులకు ఎకరానికి 6000 చొప్పున 3500 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తుందని అన్నారు. ఆధునిక సాగు విధానాలు వ్యవసాయ యంత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు మూడు రోజులపాటు రైతు మేళాలు నిర్వహించి విజయవంతంగా ముగించినట్లు, అదేవిధంగా సిద్దిపేట ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి ప్రారంభించారని అలాగే పలు నీటి సరఫరా భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులు, 50 పడ కల సమీకృత ఆయుష్ ఆసు పత్రులు, యూపీహె చ్ఎస్సి భవనని ర్మాణం, 200 కోట్లతో గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాకలో యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల



శంకుస్థాపనకు నోచుకున్నాయని, ఇక వ్యాధుల వ్యాప్తి నియంత్రణ పశు జనన నియంత్రణ ఈ వ్యర్థాల నిర్వ హణకు సంబంధించి ఫ్రైడేడ్రైడే అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అలాగే పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు హ్యాపీ సండే కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. ఇది ఇలా ఉండగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నాటికి అన్ని జిల్లాలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల కోసం శంకు స్థాపనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఇందుకు సంబంధించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని 99 రోజుల కార్యకరణ పర్యవేక్షణకు చీఫ్సెక్రటరీ రామకృష్ణారావు ప్రత్యేక డ్యాష్ బోర్డు రూపొంది ంచారని మంత్రులందరూ తమ జిల్లాలలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి శాలువాతో సత్కరించి

## స్వాగతం పలికిన సర్పంచ్ గుగులోత్ శివరాం నాయక్

బూర్గంపాడు ప్రజాదర్బార్ మార్చి 27: పినపాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత పాయం వెంకటేశ్వర్లు సారధ్యంలో ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి శ్రీ సీతారాముల కళ్యాణం కు కుటుంబ సమేతంగావిచ్చేసిన సందర్భంగా హృదయపూర్వక స్వాగతం పలికారు. ఆయన హెలిపాడ్ దగ్గర చేరుకోగానే సాదరంగా ముఖ్యమంత్రి ని కలిసి ఆయనకు సారపాక సర్పంచ్ గుగులోతు శివరాం నాయక్ స్వాగతం పలికారు .స్వామి వారి కళ్యాణం కి విచ్చేసిన సందర్భంగా 351 కోట్లతో తొలి విడత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ ప్రాంతం రుణపడి ఉంటుందని కిషోర్ నాయక్ వెల్లడి చేశారు ఆ.భద్రాచల సీతారామ చంద్రస్వామి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతున్నారు.



# గురుకుల ప్రవేశ పరీక్షకు 27 మంది విద్యార్థుల ఎంపిక



## గడికోట ట్రస్ట్ సీనియర్ ప్రతినిధి జాలాది బాబ్జి

కామారెడ్డి జిల్లా దోమకొండ , మార్చ్ 27( ప్రజా ధర్బార్)
గురుకుల ప్రవేశ పరీక్షకు 27 మంది విద్యార్థులు ఎంపికైనట్లు దోమకొండ గడికోట ట్రస్టు సీనియర్ ప్రతినిధి జాలాది బాబ్జి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా దోమకొండ ఫోర్ట్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఐదవ తరగతి ప్రవేశా గురుకుల పరీక్ష కోచింగ్ఇవ్వడం జరిగింది. ఇచ్చిన కోచింగ్ లో 33 మందిలో మొదటి విడతలో 27 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు పొందారు. వారి అడ్మిట్ కార్డులు అదించడమైనది. దీనికి సహకరించిన దోమకొండ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులకు, దోమకొండ ట్రస్ట్ ఆధ్యాత్మిక బృందం చాట్ల రాజశేఖర్, బండారి ఆనంద్ కి ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ యాదవ్, వినయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

సదాశివనగర్ మార్చ్ 27 ప్రజాదర్భర్: శ్రీరామ నవమి సందర్భంగా సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి, భూంపల్లి, ఉత్నూనూర్, పద్మజివాడి,జనగాం,కల్వారాల్,మర్కల్,తదితర గ్రామాల్లో ఆలయాలు భక్తి కాంతులతో కళకళలాడాయి. ఉదయం నుంచే ఆలయాల వద్ద భక్తుల రద్దీ పెరిగి, ప్రతి వీధిలో "జై శ్రీరాం" నినాదాలు మార్మోగాయి. పల్లె వాతావరణంలో గంటల శబ్దం, వేదమంత్రాల ధ్వనులతో ఆధ్యాత్మికత నిండిపోయింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ సంప్రదాయ దుస్తుల్లో ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.మధ్యాహ్నానికి సీతారాముల దివ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. తలంబ్రాలు చల్లే వేళ భక్తుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆలయాలను పూలతో, రంగురంగుల దీపాలతో అందంగా అలంకరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలు అందించారు?



# శ్రీరాముడి అడుగుజాడల్లో నడుద్దాం"

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

మహబూబ్‌నగర్.మార్చి27(ప్రజాదర్బార్): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ప్రభుత్వ విప్, గౌరవ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు, నిర్వహించి, భక్తులతో కలిసి శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "శ్రీరాముడి అడుగుజాడల్లో నడుద్దాం" అని పిలుపునిచ్చారు. శ్రీరాముడు కేవలం ఒక దేవతామూర్తి మాత్రమే కాకుండా, సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యబద్ధతకు ప్రతిరూపమని ఆయన తెలిపారు. తన తండ్రి మాట కోసం రాజ్యాన్ని వదిలి వనవాసానికి వెళ్లడం, ప్రజల సంక్షేమం కోసం వ్యక్తిగత జీవితాన్ని త్యజించడం వంటి సంఘటనలు ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. శ్రీరాముడు చూపిన మార్గం ప్రతి మనిషికి ఆదర్శమని, మన జీవితాల్లో ఆయన సద్గుణాలను ఆచరించడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, న్యాయం నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు. ధర్మాన్ని పాటించే వ్యక్తులే నిజమైన నాయకులు అవుతారని, సమాజ అభివృద్ధి ధర్మపాలన ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. ఇప్పటి సమాజంలో యువత ముఖ్యంగా శ్రీరాముడి విలువలను తెలుసుకొని, క్రమశిక్షణతో, బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ విలువలు, పెద్దలకు గౌరవం, సమాజ పట్ల బాధ్యత వంటి లక్షణాలు శ్రీరాముడి జీవితంలో కనిపిస్తాయని తెలిపారు. శ్రీ సీతారాముల వారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ





అధ్యక్షులు వి.మహేందర్ ,సర్పంచ్ ఇస్నాతి సుధాకర్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల కృష్ణయ్య, షేక్ పల్లి సర్పంచ్ బొట్టు శ్రీను, నాయకులు వేంకటాద్రి,రమేష్ యాదవ్ గ్రామ పెద్దలు, యువ కులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దోమకొండలో రమణీయం కమణీయం

# సీతా రామచంద్రస్వామి కళ్యాణం

కామారెడ్డి జిల్లా దోమకొండ , మార్చి 27 ( ప్రజా దర్బార్ ) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శివరాం మందిరం దేవస్థానం సన్నిధిలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం రమ ణీయం కమనీయం వైభవంగా నిర్వహించారు. వైభవంగా సీతారామ కళ్యాణం మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో జీలకర్ర బెల్లం సీతారాముల వారిపై ఉంచారు. శివరాం మంది రంలో జరిగిన సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుక భక్తులను అలరించింది. ఇక ఉదయం వేళ నుంచి మం డలంలో పండగ వాతావ రణం కనిపించింది. శివరాం మందిరం



ఆలయంలో ఉదయం వేళనే ధ్రువ మూర్తుల కళ్యాణం నిర్వహించారు. తర్వాత స్వామివారికి కళ్యాణ మూర్తుల అలంకారం గావించి భాజా భజంత్రీలు వేదబ్రహ్మణులు భావి కృష్ణమూర్తి శర్మ , ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణశర్మ , బృందంచే వేద మంత్రోచ్ఛారణలు భక్తుల శ్రీరామ జయరామ జయ జయ ధ్వనుల మధ్య కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. అనంతరం మహిళలు కళ్యాణమూర్తులకు ఓడి బియ్యం పోసి మంగళ హారతులను ఇచ్చి వారి మొక్కులను తీర్చుకున్నారు.రామ నామస్మరులతో ఆలయాలన్నీ మారు మ్రోగాయి. ఉదయం నుంచి కల్యాణోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులతో ఆలయాలన్నీ క్రిక్కిరిసిపోయాయి. సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గాను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రంగు రంగుల పూలు విద్యుత్ దీపాలు తోరణాలతో ఆలయమ ంతా అలంకరించి భక్తుల కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణంకు ముందు వేదమంత్రో త్సరణలతో ఎదుర్కోళ్ల కార్యక్రమం నిర్వహించి సీతారాముల విగ్రహాలను సింహాసన ంపై కూర్చోబెట్టి పట్టు వస్త్రాలను అలంకరించి కళ్యాణం జరిపించి ముత్యాల తలంబ్రాలు పోశారు. తర్వాత స్వామీ వార్లకు ఎవరికి తోచినంత వారు కట్న కాను కలను చదివించారు . ముఖ్యంగా శ్రీరాముని జన్మదినం సీతారాముల కళ్యాణం ఒకేరోజు జరగడం విశేషం . మధ్యాహ్నం వేళ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకరించిన ప్రత్యేక వాహనంపై శ్రీ సీతా రామచంద్ర స్వామీ వార్ల ఉత్సవ మూర్తుల నుంచి మంగళ వాయిద్యాలతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు శోభాయాత్ర నిర్వహిం చారు. అందుకు మహిళలు అడుగడుగునా స్వామివారికి మంగళహారతులను ఇచ్చి స్వాగతం పలికారు. ఇదే మాదిరి మండలంలోని సంగమేశ్వర గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో, గొట్టిముక్కుల సీతారామ ఆలయం, ముత్యంపేట్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో, లింగుపల్లి గ్రామంలోని సీతారామాలయంలో అంచనూర్ గ్రామంలోని హన్మాన్ ఆలయంలో మండల కేంద్రంలోని స్థానిక ఆముదాలపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ధర్మకర్తలు సంగమేశ్వర్ ఆలయ చైర్మన్ లోయపల్లి శ్రీనివాస్ రావు లింగుపల్లి ఆలయ అధ్యక్షులు పువ్వుల యాదగిరి ఉపాధ్యక్షులు ఆశం ప్రవీణ్ కుమార్ , కోశాధికారి పట్నం లింగం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల

# కళ్యాణ మహోత్సవం

- సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పణ.
- భక్తుల తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం.
- రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభ వంగా నిర్వహణ.





భద్రాద్రి కొత్తగూడెం మార్చి 27 ప్రజా దర్బార్ : భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమే తంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొ న్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహిం చిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి,అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు,ముత్యాల తలం బ్రాలు సమర్పించారు. మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్ర స్వా మి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ,తదితర కార్యక్రమాలు నిర్వ హించి పెళ్లి కొనసాగించారు.శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్ర మాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదా యబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వ హించారు.

భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరం గా అలంకరించబడగా,భక్తుల రాక పోక లతో క్షేత్రం కిక్కిరిసిపోయింది.తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దర్శనం కోసం భారీగా తరలి వచ్చి దర్శనం పొందారు.భక్తుల రద్దీ దృ ష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేప ట్టారు.త్రాగునీరు,అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం తో భక్తులు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా స్వామివారిని దర్శించు కున్నారు. అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచ లంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆల యంలో స్వామి వారిని దర్శించు కున్నారు.

అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పను లకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో





డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగే శ్వర రావు,కొండా సురేఖ,ఎంపీ పోరిక బలరాం నాయక్,న్యాయ మూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్,ఎండోమెం ట్ కమీషనర్ హన్మం త రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి.రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన,వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు,ఎమ్మె ల్యేలు,ఇతర ప్రజా ప్రతి నిధులు,సంబం ధిత శాఖల అధికారులు,మీడియా ప్రతి నిధులు,లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కొత్త చెరువు అలుగుకబ్జా ప్రాంతాన్ని

# పరిశీలించిన ప్రవీణ్ కుమార్

### అప్పారెడ్డిపల్లి లో స్వేరో సేవల పట్ల హర్షం

మాడ్గుల మార్చి27(ప్రజాదర్బార్):మాడుగుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన కొత్తచెరువు అలుగు ప్రాంతాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు అగ్రవర్ణాలకు చెందిన వారు కబ్జా చేసిన ప్రాంతాన్ని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఐపీఎస్ అధికారిహో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హైడ్రా పేరుతో నిరుపేదలకు చెందిన ఇండ్లను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో చేరడంతోపాటు హెచ్ఎండిఏ లేఅవుట్ పరిధిలోకి గ్రామాలను తీసుకున్న తరుణంలో చెరువులను, దేవాలయ భూములను,

చిన్నపాటి కుంటలను రియల్ ఎస్టేట్ వ్యాపారులతోపాటు గ్రామాలలోని చోటామోటా లీడర్లు కబ్జా చేస్తున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



అనంతరం గ్రామంలో స్వేరో ద్వారా చేస్తున్న పలు సేవలను కొనసాగిస్తున్న వారిని అభినందించారు.కార్యక్రమంలో మాజీ ఉ పసర్పంచ్ తోట చంద్రయ్య, తెలంగాణ బ్లాక్ వైస్ అధ్యక్షులు గోవింద్ శ్రీధర్, స్వేరో రంగారెడ్డి జిల్లా నాయకులు అప్పరెడ్డిపల్లి గ్రామ వార్డు మెంబర్ పులి కంటి శ్రీను, నాయకులు బన్న యాదయ్య, ఉడుతల సత్తయ్య తోట పాపయ్య తోట జంగయ్య పులికంటి శ్రీనివాస్ పల్లేటి రాములు పల్లేటి నరసింహ వరికుప్పల సత్తయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరామ నవమి సందర్భంగా రంగోలీ, క్విజ్ పోటీలు

### -యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందింపు:

సదాశివనగర్, మార్చి 27:ప్రజాదర్భర్:

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సదాశివనగర్ మండలం లోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం దేవాలయాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగోలీ పోటీలు, క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రామాయణం, మహాభారతం, వేదాలు, ఉపనిషత్తులు వంటి భారతీయ ఆధ్యాత్మిక గ్రంథాలపై నిర్వహించిన క్విజ్ పోటీ నిర్వహించా రు. ఈ పోటీ పాల్గొన్నవారు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ పాల్గొన్న యువత మంచి ప్రతిభ కనబరిచారు.రంగోలీ పోటీలో పాల్గొన్న వారు తమ సృజనాత్మకతను అద్భుతంగా ప్రదర్శించారు. పండుగ వైభవాన్ని ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు చూపిన ప్రతిభ అందరినీ ఆశ్చర్యపరిచింది.

విజేతలకు హనుమాన్ జయంతి రోజున బహుమతులు ప్రదానం



చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా యువతలో భారతీయ సంస్కృతి, సంప్ర దాయాలపై ఆసక్తి పెరగడంతో పాటు గ్రామంలో భక్తి వాతావరణం మరింతగా వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య రమేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మృతి చెందిన

# దాసు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

మహబూబ్‌నగర్, మార్చి27(ప్రజాదర్బార్):- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రాంమందిర్ ప్రాంతంలో నాలుగు నెలల క్రితం జరిగిన దురదృష్టకరమైన సంఘటనలో విద్యుత్ ఘాతంతో ప్రాణాలు కోల్పోయిన మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన టంకర గ్రామ నివాసి దాసు కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేశారు. విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును ప్రభుత్వ విప్ , గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. చేతుల మీదుగా మృతుని భార్య దానమ్మకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇలాంటి దుర్ఘటనలు మరల జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి లభించే ప్రతి సహాయాన్ని అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



విద్యుత్ శాఖ అధికారులు తౌర్య నాయక్ (ఏడీ), హరినాథ్ చారి (ఏఈ), వెంకటేష్ (సబ్ ఇంజనీర్)తో పాటు ఇతర సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అపోహలకు తావులేదు -ఎల్పీజీ అక్రమ వినియోగంపై


# కఠిన చర్యలు: ఎస్సై రవికుమార్ హెచ్చరిక

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మార్చ్ 27: పెట్రోల్,డీజిల్,ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందన్న అపోహలను ప్రజలు అస్సలు నమ్మవద్దని జైనూర్ ఎస్సై రవికుమార్ స్పష్టంగా సూచించారు.కొంత మంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించేందుకు అక్రమంగా నిల్వలు చేస్తున్నారని ఆయన వెల్లడించారు.గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం,నిల్వ చేయడం,బ్లాక్ మార్కెటింగ్ చేయడం చట్టవిరుద్ధమని ఎస్సై తెలిపారు. ముఖ్యంగా హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టీ దుకాణాల్లో గృహ సిలిండర్ల వినియోగం నేరమని హెచ్చరించారు. ఎస్సెన్షియల్ కమోడిటీస్ చట్టం, 1955 మరియు ఎల్పీజీ (సరఫరా ఒ పంపిణీ నియంత్రణ)




ఆర్డర్, 2000 ప్రకారం అక్రమ రీఫిల్లింగ్, నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ వంటి చర్యలపై కఠినంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవసరానికి మించి ఎల్పీజీ, పెట్రోల్,డీజిల్ నిల్వలు చేయవద్దని సూచిస్తూ, ఎవరైనా అక్రమ వినియోగం లేదా నిల్వలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.జైనూర్ పోలీసులు సివిల్ సప్లైస్ శాఖతో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహిస్తూ, అక్రమ కార్యకలాపాలపై కట్టడి చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై రవికుమార్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేతల హాజరుతో ఘనంగా నిర్వహిత శ్రీ సీతారాముల కళ్యాణం



వాంకిడి ప్రజా దర్బార్ మార్చి 27: వాంకిడి మండలం, బంబర గ్రామం, మార్చి 27: శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా బంబర గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురునులే నారాయణ, యూత్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, బంబారా సర్పంచ్ కృష్ణాజీ, వైస్ ప్రెసిడెంట్ సెల్వట్కార్ పేంటు,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, జనరల్ సెక్రటరీశివాజీ వెంకట్రావు, గ్రామ పటేల్ జాడి ప్రభాకర్, కిషన్, సదాశివ్ తదితరులు హాజరయ్యారు.నేతలు భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ వేడుక కాంగ్రెస్ నాయకుల చైతన్యం మరియు గ్రామస్థుల సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచినది అని వారు పేర్కొన్నారు.

# మహిళలతో 'గివ్ టు గెయిన్' రౌండ్‌టేబుల్ సమావేశం



**- నిర్వహించిన హవర్త్ ఇండియా సంస్థ**

హైదరాబాద్,మార్చి 27 (ప్రజా దర్బార్): భవిష్యత్తును తీర్చిదిద్దే మహిళలను గౌరవించేందుకు, హవర్త్ ఇండియా హైదరాబాద్‌లో 'గివ్ టు గెయిన్' థీమ్‌తో ఒక ప్రత్యేక నాయకత్వ రౌండ్‌టేబుల్‌ను నిర్వహించినట్లు హవర్త్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఖండేల్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో టర్నర్ అండ్ టౌన్‌సెండ్ జనరల్ మేనేజర్ హరిప్రియ అశ్విన్, టర్నర్ అండ్ టౌన్‌సెండ్ డైరెక్టర్ సృజన నాలం, వర్క్‌ప్లేస్ డిజైన్ అండ్ బిల్డ్ లీడర్ ప్రియాంక భట్, ఎం మోజర్ అసోసియేట్స్ డైరెక్టర్ సబీనా రెడ్డిలు పాల్గొని మహిళలు ఎలాఅభివృద్ధి చెందడానికి దోహదపడతాయో వివరించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్కిటెక్చర్, డిజైన్ సంస్థలు, కార్పొరేట్లు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ రౌండ్‌టేబుల్ సిరీస్‌ను హైదరాబాద్ తోపాటు చెన్నై, ఢిల్లీ, ముంబై, బెంగళూరులో నిర్వహించినట్లు తెలిపారు.

# గుగ్గిళ్లలో కొండచిలువ కలకలం.... భయాందోళనలో రైతులు



బెజ్జంకి మార్చి 27(ప్రజాదర్బార్): మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో కొండ చిలువ కలకలం రేపింది. గ్రామంలోని చెక్ డ్యాం వద్ద సుమారు 7 అడుగుల కొండచిలువ స్థానిక రైతుకు శుక్రవారం కనిపించింది.నిత్యం పంట పొలాలకు రైతులు వెళ్ళే దారిలో కొండచిలువ సంచారంతో స్థానిక రైతులు భయాందోనలకు గురౌతున్నారు.ఒక్క కొండచిలువ కాకుండా మరిన్ని కొండచిలువలు చెక్ డ్యాం ఆవరణలో ఉండే అవకాశం ఉందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెక్ డ్యాం పరిసర ప్రాంతంలో తనిఖీలు చేపట్టాలని స్థానిక రైతులు కోరారు.

# బస్తపూర్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణం..





చేవెళ్ల,మార్చి 27 (ప్రజాదర్బార్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం బస్తపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శుక్రవారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పి మాణిక్య రెడ్డి దంపతులు పీ బుచ్చిరెడ్డి దంపతులు పి సుధాకర్ రెడ్డి దంపతులు బి నాగరాజు దంపతులు కే కృష్ణారెడ్డి దంపతులు డి అంజయ్య దంపతులు ఎన్ మానేయ దంపతులు డి మల్లేష్ దంపతులు మీ శివరాజ్ దంపతులు పి రాజా వర్ధన్ రెడ్డి దంపతులు కలిసి స్వామివారి దివ్య కల్యాణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ పూజారులు సంప్రదాయబద్ధంగా కళ్యాణ వేడుకను నిర్వహించారు.

కళ్యాణం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా భక్తులు భక్తి పరవశంతో పాల్గొన్నారు.కార్యక్రమానికి గ్రామస్థులు,భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తూకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడ మార్చి 27 (ప్రజాదర్బార్): మిర్యాలగూడలోని ఓ పెట్రోల్ బంకులో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... పెట్రోల్ బంకులోని పెట్రోల్ లో కొలతలో తేడా వస్తుందని వచ్చిన ఫిర్యాదు మేరకు బంకులోని మిషన్లను తనిఖీ చేశామని ...తనిఖీల్లో ఎటువంటి లోపం కనిపించలేదన్నారు.. వస్తువుల కొలతల్లో తేడా వచ్చినట్లు తేలితే చట్ట ప్రకారంచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వస్తువుల కొలతలు, తూకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... ఎటువంటి తేడా వచ్చిన తక్షణమే అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.





ప్రజా దర్బార్ బొంరాస్పేట్ మండల్ 27:- వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం దుద్యాల మండల కేంద్రంతోపాటు పోలేపల్లి, హకింపేట్, లగచర్ల, తదితర గ్రామాలలో శుక్రవారం సీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. పోలేపల్లిలో పసుల అంజిలయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం: జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ మార్చి 27, 2026:(ప్రజా దర్బార్) శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి హాజరై శ్రీరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరాముడు ఆదర్శవంతమైన జీవితాన్ని ఆచరించి చూపారని, ప్రతి ఒక్కరూ శ్రీరాముడి స్ఫూర్తితో పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండాలని, పని పట్ల ఏకాగ్రత ఉండాలని తెలిపారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఆలయాన్ని వైభవంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఉదయం నుండి వేద పండితుల వేదమంత్రోచ్ఛరణలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బ్రహ్మణవాడలోని కేశవనాథ ఆలయం నుంచి జన్కాపూర్ లోని శ్రీకోదండ రామాలయం వరకు ఉత్సవ విగ్రహలతో శోభయాత్ర నిర్వహించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవలక్ష్మి కుమారుడు కోవసాయినాథ్-హరిక దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రె ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, డిసి సి ప్రతినిధి సుగుణక్క, కౌన్సిలర్లు వెంకన్న, భారతి, వినోద్, నాయకులు అరిగెల నాగేశ్వర్రావు, ఖండ్రే విశాల్, బాలేశ్వర్ గౌడ్, గాదవేణి మల్లేష్, ఆలయ కమిటీ ప్రతినిధి సత్యనారయణ, కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

# మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం




**నడిగూడెంప్రజా దర్బార్ న్యూస్;** నడిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి, కోదండ రామస్వామి దేవాలయంలో రాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ, వరదాచార్యులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

రాముల వారి కళ్యాణంలో ముస్లిం సోదరులు పాల్గొని మామిడి తోరణాలు కట్టి కుల మతాలకతీ తంగా పండుగ జరుపుకోవడం సంతోషదాయకమని భక్తులు తెలిపారు.


ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కేంద్ర సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,ఆలయ అభివృద్ధి కమిటీ పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల వీరబాబు, కోశాధికారి కొప్పుల శేఖర్ రెడ్డి, భువనగిరి ఉపేందర్, వందనపు సూర్య ప్రకాష్ రావు, కొండా వెంకట సత్యనారాయణ గుప్తా, దివ్య శనివాసరావు, గజ్జ అప్పారావు, వందనపు మోహన్ రావు, వెంకటరత్నం, ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచులు, కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, ఆలయ పూజారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోపురాల కలశ ప్రతిష్ట



పాల్వంచ ప్రజాదర్బార్ మార్చి 27: పాల్వంచ మార్కెట్‌లోని శ్రీ రామాలయ భజనమందిరం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రాజగోపుర, ప్రాకారగోపురాల కలశ ప్రతిష్ట పూజలను ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆధ్వర్యంలో అర్చకులు ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు కొత్వాలను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ ఇ. ఓ.ఎన్ రజనీ కుమారి సిబ్బంది, పూజారి కందాల ఆనంద కుమార్ ఆచార్యులు, ధనలక్ష్మి రాము, కాంట్రాక్టర్ లక్ష్మిపతి కిషోర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు..



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మా ర్చి,27 శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూ ంనగర్ లోని శ్రీ శివ సీతారామాం జనేయ దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డు ఉమా మహేశ్వర రావు, అధ్యక్షులు బండి సత్యనారాయణ, కోశాధికారి నారా నరేందర్, సభ్యులు ఎం.వెంకట్ రెడ్డి, కొలుకుల జైహింద్,కల్లూరి పున్నారెడ్డి,వి.నరసింగరావు, మరియప్పన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,27,శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం రెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లోని శ్రీరామలింగేశ్వర శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జల్దా లక్ష్మీనాథ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు,



# వాంకిడి మండలం సామెల గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ




వాంకిడి ప్రజా దర్బార్ మార్చి 27: సామెల, వాంకిడి: వాంకిడి మండలం సామెల గ్రామంలో ఇటీవల శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తులు మరియు ప్రముఖులు కలిసి ఈ వేడుకను ఆధ్యాత్మిక భక్తితో ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సామెల గ్రామపంచా యతీ సర్పంచ్ వాడ్గరే సంతోష్, వాడ్గరే నాందేవ్ పటేల్, మాజీ పటేల్ సాకారం, పంతులు మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తులు పూజా కార్యక్రమాల్లో కృషి పూర్వకంగా పాల్గొని శ్రీ సీతారాముల ఆశీర్వాదాలు స్వీకరించారు. ముఖ్య అతిథులు ఈ వేడుక గ్రామంలోని సామాజిక ఐక్యతను మరియు సంప్రదాయాలకు చూపిన గౌరవాన్ని ప్రతీకగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సవం ద్వారా గ్రామస్తులలో భక్తి, ఐక్యత మరియు సంప్రదాయాలకు పట్టు బలంగా కనిపించింది.

# శ్రీరామ నవమి సందర్భంగా మర్రిగూడలో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం

### శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా సీతారాముల కళ్యాణం - భక్తి తరంగాలతో మార్మోగిన మర్రిగూడ





మర్రిగూడ, మార్చి 27 (ప్రజాదర్బార్): మండల కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించబడింది. ఆలయం ప్రాంగణం పూలతో, రంగురంగుల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దగా, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కళ్యాణ వేడుకలు భక్తుల హర్షధ్వానాల మధ్య అంగరంగ వైభవంగా సాగాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ అలాగేమండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో గౌరవించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్కూరి వెంకటేష్ గౌడ్, మాజీ డైరెక్టర్ పగడాల లింగయ్య, మండల నాయకులు సిలువేరు యాదయ్య, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ అతిథులకు స్వామివారి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ, లోకకల్యాణం కోసం నిర్వహించే సీతారాముల కళ్యాణం ప్రత్యేకమైనదని, ఈ మహోత్సవం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తుందని అన్నారు. శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు మర్రిగూడ మండల ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. ఆలయం భక్తజన సంద్రంగా మారి, భక్తి భావంతో మార్మోగింది. ప్రత్యేక పూజలు, హారతులు, అన్నదానం కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మొత్తంగా ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మర్రిగూడలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది.

# సీతారాముల కళణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న పొట్టోళ్ల శ్యాం గౌడ్



యాదాద్రి బీబీనగర్ ప్రజాదర్బార్ మార్చి 27: శ్రీరామ నవమి సందర్భంగా బీబీనగర్ మండలం రాఘవాపురం, రుద్రవెల్లి, పల్లెగూడెం గ్రామలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం రాఘవాపూర్, రుద్రవెల్లి, పల్లెగూడెం గ్రామాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్, రుద్రవెల్లి సర్పంచ్ జిల్కపల్లి సరళ అశోక్ రెడ్డి, పల్లెగూడెం సర్పంచ్ అప్పారెడ్డి బలరామిరెడ్డి, నాయకులు బండారి ఆగమయ్య గౌడ్, గ్రామ పాలక వర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# వాంకిడి బుద్ధ విహారంలో ఘనంగా అశోక చక్రవర్తి 2330వ జయంతి



**వాంకిడి ప్రజా దర్బార్ మార్చి 27:** దేవానాం ప్రియదర్శి సామ్రాట్ అశోక్ చక్రవర్తి 2330వ జయంతిని శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మార్షల్ దుర్గం సందీప్ ముఖ్య ప్రసంగం చేశారు.
ఆయన మాట్లాడుతూ, అశోక్ చక్రవర్తి మౌర్య పరిపాలనలో ప్రజల కనీస అవసరాలను తీర్చడం, సాగు నీరు, రోడ్డు వసతులు, బావులు ఏర్పాటు చేయడం, పశు పక్షుల పోషణ ద్వారా వ్యవసాయ రంగాన్ని మద్ధతు ఇవ్వడం వంటి సేవలను అందించినట్లు వివరించారు. అంతేకాక, తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాలను నిర్మించి విద్యను అందించడంలో, స్తూపా లు, బోధగయ, లుంబినీ, నాగార్జున కొండ వంటి ప్రాంతాల్లో బౌద్ధ ధర్మాన్ని ప్రచారం చేయడంలో అశోక్ చక్రవర్తి చేసిన కృషిని ఆయన గుర్తుచేశారు.
కార్యక్రమంలో సమాజ పెద్దలు దుర్గం శ్యాంరావు, రాజేశ్వర్ అంబేద్కర్, యువజన సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, నాయకులు ప్రకాశ్ ఉప్రే, రమేష్ డోంగ్రే, రమేష్ జాడే, తిరుపతి కోబ్రాగడే, సమతా సైనిక్ దళ్ మార్షల్స్ ఉపేంద్ర, ప్రతాప్, మిలింద్, స్వాగత్, సచిన్, కమలాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్య, ధర్మ, సామాజిక సేవా రంగాల్లో మహా చక్రవర్తి అశోక్ చక్రవర్తి కృషిని గుర్తుచేసి, భక్తులు ఘనంగా జయంతిని జరుపుకున్నారు.

# బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని విధుల నుండి తొలగించాలి

### విద్యారంగంపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్



ప్రజా దర్బార్ కోడంగల్ 27 మార్చ్ : మద్దూరు మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు సి. స్వామిని విధుల నుండి తొలగించాలని అసభ్యకరమైన సంఘటనను సిసి కెమెరాలో రికార్డ్ అయిన దృశ్యాన్ని అదే పాఠశాలలో ఉన్న పదవ తరగతి విద్యార్థినిలకు వాట్సాప్ లో పంపి వైరల్ చేసిన మరో ఉపాధ్యాయుడు గుర్నాథ్ రెడ్డిని కూడా విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు, శుక్రవారం కోడంగల్ లోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు పాడుబుద్ధులతో అభం శుభం తెలియని బాలికతో వెకిలి చేష్టలు చేస్తూ వారి భవిష్యత్తును పాడు చేస్తున్న ఉపాధ్యాయుడు సి. స్వామిని పూర్తిగా విధుల నుండి వెంటనే తొలగించాలన్నారు, సీసీ కెమెరాలు రికార్డు అయిన దృశ్యాన్ని వాట్సాప్ లో పదో తరగతి విద్యార్థినిలకు వైరల్ చేసి పరువు తీసిన మరో ఉపాధ్యాయుడు గుర్నాత్ రెడ్డిని కూడా వీధుల నుండి తొలగించాలన్నారు, వీరు ఇరువురు పైన సమగ్ర విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా ఇకనుండి ఎంఈఓ లు ప్రతి నెల లేదా రెండో నెల ప్రతి స్కూల్ కి తిరిగి ఉపాధ్యాయుల ప్రవర్తన ఎలా ఉందో చూడాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు, నామమాత్రపు చర్యలుగా కొన్ని రోజులు సస్పెండ్ చేయడం కాదు శాశ్వతంగా డిస్మిస్ చెయ్యాలన్నారు, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# తనకు వచ్చిన వృద్ధాప్య పింఛన్ తో సీతమ్మవారికి నగ చేయించిన బుచ్చమ్మ

### 75ఏళ్ల అవ్వకు సహాయపడిన అశ్వారావుపేట తహసిల్దార్ రామకృష్ణ





**అశ్వారావుపేట మార్చి 27 ప్రజా దర్బార్:** భద్రాచలం పుణ్యక్షేత్రంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న సమయంలో సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా లక్షలాది మంది భక్తుల సమూహంలో జరుగుతున్న వేళ పండు ముసలి సుమారు 75 సంవత్సరాలు పైబడిన ఆవిడ ఆభక్త సందోహం మధ్యలో సీతారాముల వారి కళ్యాణం చూడటానికి రావటమే కాకుండా ఆమె తన వృద్ధాప్య పింఛన్ తో సీతమ్మ అమ్మవారికి నగ చేయించిన సంఘటన పలువురుని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆమె పేరు బుచ్చమ్మ ఆంధ్రప్రదేశ్లోని ఓ గ్రామం నుండి వచ్చి శ్రీరామ నవమి రోజునే సీతమ్మ అమ్మవారికి తప్పనిసరిగా నగను ఇవ్వాలని సంకల్పంతో ఆమె లక్షలాదిమంది భక్తుల సమూహంలో ఎంతో భక్తి పార్వస్యంతో కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నది. ఇది ఒక సాహసమే అని చెప్పకోక తప్పదు. కానీ తన కోరిక ఎలా తీర్చుకోవాలో నగను ఏ విధంగా సీతమ్మ అమ్మవారికి అందజే యాలో తెలియక ఇబ్బంది పడు తున్న సంఘటనను అక్కడే ఉన్న భద్రాచలం కొత్తగూడెం జిల్లా కలెక్టర్మ్మనాల్ గమనించి ఏమి టి అని వివరాలు అడగగా తన కోరికను వెల్లడించగానే అక్కడే విధి నిర్వహణలో ఉన్న అశ్వారా వుపేట తహసిల్దార్ రామకృష్ణను పిలిచి ఆమెను పురోహితులు వద్దకుతీసుకుని వెళ్లి ఆమె కానుక ఇచ్చే విధంగా సహాయం చేయమని ఆదేశించగా తాసిల్దార్ రామకృష్ణ బుజ్జమ్మ ను తీసుకుని వెళ్లి సీతమ్మ అమ్మవారికి తన కానుకను తన చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ దృశ్యం అక్కడ ఉన్న భక్తులను, అధికారులను పురోహితులను ఎంతగానో ఆకర్షించింది. పండు ముసలి అయిన బుచ్చమ్మ తన భక్తిపార్వశంతో సీతమ్మ అమ్మవారికి తన వృద్ధాప్య పింఛన్ తో ఈవిధంగా నగ కొనుక్కొని ఇవ్వటం అనేది చాలా గొప్ప ఆధ్యాత్మికమైన అంశంగా వారు అభివర్ణించారు. ఆమె ఈ కలియుగంలో ఈనాటి శబరి అని కొనియాడారు.




**ప్రజాదర్బార్/ఆత్మకూర్ ఎస్: బొప్పారం గ్రామ కారోబార్ ఎడ్ల జలంధర్ గారు గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా తోటి కారోబార్లు తన కుటుంబాన్ని పరామర్శించి మండల కారోబార్ల సంఘం తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తోటి కారో బార్లు కొచ్చర్ల అశోక్ తన్నీరు వెంకన్న బొడ్డు పీటరు అంజయ్య గంగరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు..**

# జైనూర్లో ఘనంగా శ్రీరామ శోభాయాత్ర

## - భక్తి సంద్రంగా మారిన పట్టణం








జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ మార్చ్ 27: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్ర భక్తి ఉత్సాహంతో అద్భుతంగా జరిగింది. ఈ మహోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేశారు. సోను పటేల్ గూడ హనుమాన్ మందిరం వద్ద ప్రారంభమైన శోభాయాత్ర,కొమురం భీమ్ చౌరస్తా,గణేష్ నగర్,శివాజీ నగర్,బాలాజీ నగర్, అంబేద్కర్ చౌరస్తా, సంజీవ్ నగర్ ప్రాంతాల గుండా ఘనంగా సాగింది.
శ్రీరాముని నామస్మరణలతో మారుమోగిన వీధుల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొని,ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని పంచుకున్నారు. ఈ శోభాయాత్రలో హనుమాన్ దీక్ష స్వాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జెండాలు ఎగురవేస్తూ, భజనలు చేస్తూ, ఆడిపాడుతూ భక్తులను ఆకట్టుకున్నారు. వారి ఉత్సాహభరిత పాల్గొనడం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. పట్టణమంతా శ్రీరామ నామస్మరణతో మారుమోగుతుండగా, ప్రతి సంవత్సరం ఈ సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు జైనూర్ సిఐ రమేష్,ఎస్సైలు రవికుమార్, రామకృష్ణ,గంగన్న ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కోడప ప్రకాష్, మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావ్, మాజీ సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్,ఆలయ పూజారి కులకర్ణి పండిత్,గ్రామ పెద్దలు,పటేల్లు,భక్తులు పాల్గొన్నారు.

# మతభేదాలకు అతీతంగా శ్రీరామనవమి వేడుకలు

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మైనార్టీ నాయకులు



చేవెళ్ల, మార్చి 27(ప్రజాదర్బార్): మత భేదాలకు అతీతంగా పండుగలను కలిసి జరుపుకోవడం సమాజ ఐక్యతకు దోహదమని మైనార్టీ నాయకుడు మహమ్మద్ జాహేద్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లిలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సైతం పాల్గొని మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. ఇబ్రహీంపల్లి మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ జాహేద్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు సలీం, దాతర్,
ఖాలేద్, హమేద్, మునవ్వర్‌లు కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి తో కలిసి కళ్యాణోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. భక్తులతో కలిసి కళ్యాణాన్ని వీక్షించిన వారు పూలమాలలు, పండ్లు సమర్పించి కానుకలు అందజేస్తూ భక్తి శ్రద్ధలు చాటుకున్నారు.
ఈ సందర్భంగా మహమ్మద్ జాహేద్ మాట్లాడుతూ, అన్ని మతాల పండుగలను కలిసి జరుపుకోవడం సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఆలయ నిర్వాహకులు ముస్లిం సోదరులను సాదరంగా ఆహ్వానించి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని పలువురు అభిప్రాయపడ్డారు.
గ్రామంలో శాంతి, ఐక్యత కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ఎన్ను జంగారెడ్డి, దశరథ్, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com